


రూ.167 కోట్లు పలికిన రాజా రవివర్మ చిత్తరువు

03

E KABURU - Digital News Paper E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

హైదరాబాద్ (తేదీ) 03-04-2026 (వారం) శుక్రవారం సంపుటి: 02 || సంచిక:91 || పేజీలు–6 www.ekaburu.com



## యూడీఎఫ్ గ్యారంటీల అమలుపై సందేహాలు వద్దు

# తెలంగాణే 'గ్యారంటీ'!

- ఆ హామీలు ఎలా అమలవుతున్నాయో మా రాష్ట్రం వచ్చి చూడండి
- కేరళలో యూడీఎఫ్ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- అవినీతి, కుటుంబ పాలనలో కేసీఆర్, విజయన్‌ల మధ్య పోలికలు
- కేరళను మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారంటూ విమర్శలు

ఈకబురు, హైదరాబాద్: కేరళలో యూడీఎఫ్ గ్యారంటీల అమలు సాధ్యమా అని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని.. దానికి సమాధానం తెలంగాణ రాష్ట్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూడీఎఫ్ మేనిఫెస్టోపై విమర్శలు చేసేవారు.. ఆ హామీలు తెలంగాణలో ఎలా అమలు అవుతున్నాయో వచ్చి చూడాలని, వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. విజయన్, ఆయన మంత్రులు కూడా ప్రత్యక్షంగా వచ్చి పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. గురువారం కొచ్చిలో ఐదు ఇందిరమ్మ గ్యారంటీలతో కూడిన యూడీఎఫ్ మేనిఫెస్టోను ఆవిష్కరించిన అనంతరం రేవంత్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మొదటి కేబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నా మని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి వివరించారు.

మిగతా 2లో

## మూసీ ప్రాజెక్టుకు

# 'గ్రీన్' సిగ్నల్



- పర్యావరణానికి ముప్పు అనే ఆరోపణలకు ఆధారాల్లేవు
- కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోవడం సరికాదు
- ఆధారాల్లేకుండా పిటిషన్‌ను అనుమతించలేమన్న ఎన్జీటీ
- పిటిషనర్ లేవనెత్తిన అంశాలన్నీ టీవోఆర్ పరిధిలోకి వస్తాయని ధర్మాసనం స్పష్టీకరణ
- ప్రభుత్వ వాదనలతో ఏకీభవిస్తూ పిటిషన్ కొట్టివేత

ఈకబురు, హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు కారణంగా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, చట్ట నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాల్లేవని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తెలిపింది. మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు మార్గం సుగమమైంది.

మిగతా 2లో



## పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

- ఫ్యూచర్ సిటీ పర్యటనలో సీఎం రేవంత్
- ఎఫ్‌సీడీఏ, స్కిల్స్ వర్సిటీ భవన నిర్మాణ పనుల పరిశీలన
- జూన్ కల్లా రెండింటినీ పూర్తి చేయాలని ఆదేశం

మిగతా 2లో



6

## సన్‌రైజర్స్ మొదలెట్టారు

కోల్‌కతాలో సన్‌రైజర్స్ సత్తా చాటింది. ఐపీఎల్-19లో బోణీ కొట్టింది. పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ.. నైట్‌రైడర్స్‌ను చిత్తుగా ఓడించింది. ఇటు బ్యాటుతోనూ, అటు బంతితోనూ మెరిసిన నితీశ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ హీరో. హెడ్, అభిషేక్, క్లాసెన్ కూడా దంచేశారు. సన్‌రైజర్స్ విజయంలో పేసర్లు ఉనద్కత్, ఇషాన్ మలింగలదీ కీలక పాత్రే. కోల్‌కతాకు ఇది వరుసగా రెండో ఓటమి. ఈ సీజన్‌లో ఛేదనలో ఓడిపోయిన తొలి జట్టు నైట్‌రైడర్సే కావడం విశేషం.



03

## పౌరులే దేవుళ్లు

ఈకబురు, దిల్లీ: తమ ప్రభుత్వం 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనే ప్రధానమైన పాలనా మంత్రంతో పని చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా భారత్ దూసుకెళ్తోందని,

## పెద్దల సభలో

# తెలంగాణ పంచాయితీ

- బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- ఏపీ పునర్‌వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా రాజ్యసభలో సవాళ్ల పర్వం
- 'కాళేశ్వరం'పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి.. లేదంటే సభా హక్కుల ఉల్లంఘనే: కేఆర్ సురేశ్‌రెడ్డి



ఈకబురు, న్యూఢిల్లీ: రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు–2026పై జరిగిన చర్చలో తెలంగాణకు సంబంధించిన పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ చర్చ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. వివిధ అంశాలపై పార్టీలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నాయి.

ఆ వ్యాఖ్యలు అభ్యంతరకరం: కేఆర్ సురేశ్‌రెడ్డి

'కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ'కేంద్ర జలశక్తి మంత్రి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకోకుండా తెలంగాణ ప్రభుత్వం సొంత నిధులతో నిర్మించిన

మిగతా 2లో



2

## అస్సాం స్థానిక ముస్లింలకు మేం వ్యతిరేకం కాదు

లియాబోర్: అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అస్సాంలో అక్రమ చొరబాట్లను ప్రోత్సహించాయని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు.

## ఏ పేదోడూ ఆఫీసుల చుట్టూ తిరగొద్దు

- భూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం
- ఇందులో భాగంగానే భూభారతి పోర్టల్ తెచ్చాం: పొంగులేటి



ఈకబురు, ఆమనగల్లు: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే సమీకృత భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి

02

## గ్రూప్–1 నియామకాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్



- 563 పోస్టుల భర్తీని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల కొట్టివేత
- హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- కమిషన్ మూల్యాంకన విధానం సరైనదేనని స్పష్టీకరణ
- టీజీపీఎస్సీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది

02

# త్వరలోనే ఖేల్ ఖతం



ఈకబురు,వాషింగ్టన్: ఇరాన్‌లో కీలక వ్యూహాత్మక లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయని, తమ సైనిక దళాలు త్వరలోనే అక్కడ పని పూర్తి చేస్తాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని గట్టిగా సమర్థించారు. ట్రంప్ బుధవారం రాత్రి జాతినుద్దేశించి దాదాపు 20 నిమిషాలపాటు ప్రసంగించారు. పశ్చిమాసియాలో కల్లోలం మొదలైన తర్వాత ఆయన ప్రైమ్–టైమ్ ప్రసంగం చేయడం ఇదే మొదటిసారి. అమెరికా సైన్యం ఇప్పటికే ఎన్నో ఆపరేషన్లను విజయవంతంగా పూర్తిచేసిందని అన్నారు.

- మరో మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు
- లక్ష్యాలు పూర్తి కావొస్తున్నాయి
- మా దళాలు పని పూర్తిచేస్తాయి
- ఇరాన్‌ను రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తాం
- జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో డొనాల్డ్ ట్రంప్ స్పష్టీకరణ

మిగతా 3లో

# మళ్లీ జాబిల్లి దరికి..

- విజయవంతంగా నింగిలోకి ఆర్టెమిస్-2 ప్రయోగం
- ఎగువ భూ కక్ష్యలోకి చేరిన వ్యోమగాములు



కేప్ కెనవెరాల్: అల్లంత దూరం నుంచి మానవాళికి కనువిందు చేసే అందాల జాబిల్లిపై పరిశోధనల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. ఐదు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ చందమామ వైపు మానవసహిత యాత్ర ప్రారంభమైంది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'ఆర్టెమిస్2' మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన రాకెట్ కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున నింగిలోకి దూసుకెళ్లింది. ఈ వ్యోమగాములు దాదాపు 25 గంటలపాటు భూమి చుట్టూ పరిభ్రమించి.. అనంతరం జాబిల్లి దిశగా ప్రయాణాన్ని మొదలుపెట్టనున్నారు. 10 రోజులపాటు సాగే ఈ యాత్రలో భాగంగా.. వారు చంద్రుడిని దాటి ఆవల కూడా వేల కిలోమీటర్లు ప్రయాణిస్తారు. మొత్తంగా 4 లక్షల కిలోమీటర్లకుపైగా దూరం వెళ్లాక యూటర్న్ తీసుకొని భూమికి తిరిగొస్తారు. ఈ మిషన్‌లో వ్యోమగాములు జాబిల్లిపై కాలు మోపరు. చందమామపై మళ్లీ మానవులను దించాలని, అక్కడ మానవ శాశ్వత ఉనికిని ఏర్పాటుచేయాలని నాసా రచిస్తున్న బృహత్ ప్రణాళికలకు ఆర్టెమిస్2 ఆరంభం వంటిది. 2028 కల్లా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద తమ వ్యోమగాములను దించాలని ఆ సంస్థ భావిస్తోంది.

మిగతా 2లో

## 'జూబ్లీహిల్స్' ఎన్నికలపై హైకోర్టు స్టే

'ప్రకటించే వేడి' కన్నా 'ఫీలయ్యే హీట్' ప్రమాదకరం

అధిక ఎండ + గాలిలో అధిక తేమ = యమ డేంజర్



02

ఈ-కబురు
03-04-2026
శుక్రవారం
E-kaburu.com

## యూడీఎఫ్ గ్యారంటీల అమలుపై సందేహాలు వద్దు

# తెలంగాణే 'గ్యారంటీ'!



అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మొదటి కేబినెట్ సమావేశం నుంచే గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నా మని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ -2047 మేరకు తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపనున్నామని చెప్పారు. తమ రాష్ట్రం వృద్ధిరేటు 10.8%గా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్య మని తాము నిరూపించామని రేవంత్ పేర్కొన్నారు.

యూడీఎఫ్ స్వర్ణయుగ పాలన ఖాయం

అవినీతి, కుటుంబ పాలన అంశంలో కేరళ సీఎం పినరయి విజయన్, మాజీ సీఎం కేసీఆర్‌ల మధ్య అనేక పోలికలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేరళలో పదేళ్లుగా విజయన్ ప్రభుత్వం కొనసాగుతుంటే 2014 నుంచి సుమారు పదేళ్లపాటు కేసీఆర్ తెలంగాణను పాలించారని చెప్పారు. కుటుంబ పాలన, అవినీతి, అసమర్థ పాలన విషయంలోనూ ఇద్దరి మధ్య పోలికలు ఉన్నా యన్నారు. దేశాన్ని, కేరళనూ మోదీ బ్రదర్స్ పాలిస్తున్నారని మోదీ.. విజయన్‌ను ఉద్దేశించి విమర్శించారు. దేవుడి సొంత రాష్ట్రంలో ఆయన ఆస్తికే రక్షణ లేకుండా పోయిందంటూ పరోక్షంగా శబరిమల బంగారం ఉదంతాన్ని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికలతో కేరళలో విజయన్ పాలన ముగిసి యూడీఎఫ్ స్వర్ణ యుగ పాలన మొదలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో కేరళ కాంగ్రెస్ నేతలతోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు.

పనుల నాణ్యతలో రాజీ పడొద్దు
ఫ్యూచర్ సిటీ పర్యటనలో సీఎం రేవంత్
ఎఫ్‌సీడీఏ, స్కిల్స్ వర్సిటీ భవన నిర్మాణ పనుల పరిశీలన
జూన్ కల్లా రెండింటినీ పూర్తి చేయాలని ఆదేశం

ఈకబురు రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కేరళ పర్యటన ముగించుకుని గురువారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సీఎం నేరుగా ఫ్యూచర్ సిటీకి చేరుకున్నారు. తొలుత ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని, ఆ తర్వాత స్కిల్స్ యూని వర్సిటీ భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. మే నాటికి ఎఫ్‌సీడీఏ పనులు, జూన్ చివరి నాటికి స్కిల్స్ యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అక్కడి నుంచి పవర్‌గ్రిడ్ సెంటర్‌కు చేరుకున్నారు. కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్, అక్కడి నుంచి ఆకుతోటపల్లి వరకు ఏర్పాటు చేస్తున్న 330 అడుగుల విస్తీర్ణంలోని గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు సహా రేడియల్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి ఖర్చుకు వెనుకాడకుండా భూగర్భ విద్యుత్ కేబుళ్లను వేయాలని ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీ భవిష్యత్తు పెట్టుబడులకు స్వర్గధామమని, ఇక్కడ అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయని, త ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని సీఎం ఈ సందర్భంగా చెప్పారు.

**అధికారుల ఉరుకులు, పరుగులు**

మధ్యాహ్నం 3.55కు ఇక్కడికి చేరుకున్న సీఎం..సాయంత్రం 5.10 గంటల సమయంలో తిరుగు ముఖం పట్టారు. సీఎం పర్యటన ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. సీఎం వస్తున్న సమాచారం అధికార పార్టీ నేతలకు కూడా లేకపోవడం విశేషం. సీఎం వెంట సీఎస్ రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉన్నారు. సీఎం రాకకు ముందే పవర్ గ్రిడ్ కేంద్రానికి చేరుకున్న సీఎస్.. విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

ఈకబురు రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కేరళ పర్యటన ముగించుకుని గురువారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సీఎం నేరుగా ఫ్యూచర్ సిటీకి చేరుకున్నారు. తొలుత ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని, ఆ తర్వాత స్కిల్స్ యూని వర్సిటీ భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. మే నాటికి ఎఫ్‌సీడీఏ పనులు, జూన్ చివరి నాటికి స్కిల్స్ యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అక్కడి నుంచి పవర్‌గ్రిడ్ సెంటర్‌కు చేరుకున్నారు. కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్, అక్కడి నుంచి ఆకుతోటపల్లి వరకు ఏర్పాటు చేస్తున్న 330 అడుగుల విస్తీర్ణంలోని గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు సహా రేడియల్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి ఖర్చుకు వెనుకాడకుండా భూగర్భ విద్యుత్ కేబుళ్లను వేయాలని ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీ భవిష్యత్తు పెట్టుబడులకు స్వర్గధామమని, ఇక్కడ అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయని, త ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని సీఎం ఈ సందర్భంగా చెప్పారు.

**అధికారుల ఉరుకులు, పరుగులు**

మధ్యాహ్నం 3.55కు ఇక్కడికి చేరుకున్న సీఎం.. సాయంత్రం 5.10 గంటల సమయంలో తిరుగు ముఖం పట్టారు. సీఎం పర్యటన ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. సీఎం వస్తున్న సమాచారం అధికార పార్టీ నేతలకు కూడా లేకపోవడం విశేషం. సీఎం వెంట సీఎస్ రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉన్నారు. సీఎం రాకకు ముందే పవర్ గ్రిడ్ కేంద్రానికి చేరుకున్న సీఎస్.. విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# అస్సాం స్థానిక ముస్లింలకు మేం వ్యతిరేకం కాదు



. అస్సాం స్థానిక ముస్లింలకు భాజపా వ్యతిరేకం కాదన్నారు. తాము వ్యతిరేకిస్తోంది చొరబాటుదార్లను మాత్రమేనని పేర్కొన్నారు. అస్సాం గణపరిషత్ (ఏజీపీ)కు చెందిన కేశబ్ మహంతా తరపున గురువారం కాలియాబోర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో అమిత్ షా ప్రసంగించారు. భాజపా, ఏజీపీ ఎన్నికల పొత్తును సూర్యచంద్రులతో పోల్చారు. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు చెదిరిపోవాలన్న పగటి కలలను రాహుల్ గాంధీ విరమించుకోవాలంటూ చురకలు వేశారు. ప్రపంచ ప్రసిద్ధ కాజీరంగా జాతీయ పార్కును చొరబాటుదార్లకు అప్పగించారంటూ కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులను, ఆక్రమణదారులను అక్కడి నుంచి ఖాళీ చేయించిందని అమిత్ షా తెలిపారు. ఈ చర్యను సాకుగా చూపి ప్రజల మధ్య విభేదాలు సృష్టించాలని కాంగ్రెస్ నేతలు యత్నిస్తున్నారని ఆరోపించారు.

# మూసీ ప్రాజెక్టుకు 'గ్రీన్' సిగ్నల్

మూసీ సుందరీకరణపై సర్కార్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కార్తీక్‌రెడ్డి గత నెల ఎన్జీటీలో పిటిషన్ వేశారు. దీనిపై జ్యుడీషియల్ సభ్యుడు జస్టిస్ పుష్ప సత్యనారాయణ, టెక్నికల్ సభ్యుడు డాక్టర్ ప్రశాంత్ గార్గవ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

వాదనలు ఇలా..: పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది జి.రాజగోపాలన్ వాదనలు వినిపించారు. 'రాష్ట్ర ప్రభుత్వం సరైన పర్యావరణ అనుమతి పొందకుండానే నిర్మాణ కార్యకలాపాలు చేపడుతోంది. అందువల్ల తదుపరి అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టకుండా నిరోధించాలి. ఇప్పటికే చేపట్టిన కార్యకలాపాలపై జరిమానా విధించాలి..'అని కోరారు. అనంతరం ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదనలు విన్పించారు. 'పర్యావరణ అనుమతి కోసం ఇప్పటికే దరఖాస్తు చేశాం. సుందరీకరణకు సంబంధించి చేపట్టిన కార్యకలాపాలన్నీ చట్టపరమైన అనుమతులు, దీనికి సంబంధించిన విధివిధానాలు తెలిపే టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)కు అనుగుణంగానే ఉన్నాయి. కేవలం రాజకీయ దురుద్దేశాలతో ఈ పిటిషన్ దాఖలైంది.

ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్ఠాత్మక ఈ ప్రాజెక్టును ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ ఆది నుంచీ వ్యతిరేకిస్తోంది. కల్పిత ఆధారాలు, దరఖాస్తులతో బెంచ్‌ను కూడా రాజకీయ వేదికగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు..'అని వాదించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తరఫున సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ శ్రీదేవన్ వాదిస్తూ.. ఈ దశలో పిటిషన్ వేయడం చెల్లదంటూ కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పక్షాల వాదనల అనంతరం.. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవిస్తూ ఎన్జీటీ బెంచ్ తీర్పు వెలువరించింది. పిటిషనర్ లేవనెత్తిన అంశాలకు సంబంధించిన అన్ని వివరాలు రాష్ట్ర పర్యావరణ మదింపు అథారిటీ జారీ చేసిన విధివిధానాల పత్రంలో ఇప్పటికే ఉన్నాయని పేర్కొంది. పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎలాంటి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని, కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేసింది. ఈ దశలో దీనిపై విచారణ చేపట్టలేమంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

పనుల నాణ్యతలో రాజీ పడొద్దు
ఫ్యూచర్ సిటీ పర్యటనలో సీఎం రేవంత్
ఎఫ్‌సీడీఏ, స్కిల్స్ వర్సిటీ భవన నిర్మాణ పనుల పరిశీలన
జూన్ కల్లా రెండింటినీ పూర్తి చేయాలని ఆదేశం

ఈకబురు రంగారెడ్డి జిల్లా: ఫ్యూచర్ సిటీ పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. కేరళ పర్యటన ముగించుకుని గురువారం మధ్యాహ్నం శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సీఎం నేరుగా ఫ్యూచర్ సిటీకి చేరుకున్నారు. తొలుత ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) భవనాన్ని, ఆ తర్వాత స్కిల్స్ యూని వర్సిటీ భవనాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. మే నాటికి ఎఫ్‌సీడీఏ పనులు, జూన్ చివరి నాటికి స్కిల్స్ యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

అక్కడి నుంచి పవర్‌గ్రిడ్ సెంటర్‌కు చేరుకున్నారు. కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్, అక్కడి నుంచి ఆకుతోటపల్లి వరకు ఏర్పాటు చేస్తున్న 330 అడుగుల విస్తీర్ణంలోని గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు సహా రేడియల్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని ఓవర్ హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి ఖర్చుకు వెనుకాడకుండా భూగర్భ విద్యుత్ కేబుళ్లను వేయాలని ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీ భవిష్యత్తు పెట్టుబడులకు స్వర్గధామమని, ఇక్కడ అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాబోతున్నాయని, త ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని సీఎం ఈ సందర్భంగా చెప్పారు.

**అధికారుల ఉరుకులు, పరుగులు**

మధ్యాహ్నం 3.55కు ఇక్కడికి చేరుకున్న సీఎం.. సాయంత్రం 5.10 గంటల సమయంలో తిరుగు ముఖం పట్టారు. సీఎం పర్యటన ఆఖరి నిమిషంలో ఖరారు కావడంతో అధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. సీఎం వస్తున్న సమాచారం అధికార పార్టీ నేతలకు కూడా లేకపోవడం విశేషం. సీఎం వెంట సీఎస్ రామకృష్ణారావు, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉన్నారు. సీఎం రాకకు ముందే పవర్ గ్రిడ్ కేంద్రానికి చేరుకున్న సీఎస్.. విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## 'జూబ్లీహిల్స్' ఎన్నికలపై హైకోర్టు స్టే

ఈకబురు, హైదరాబాద్: జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో మార్చిలో ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, తదుపరి విచారణ ఈనెల 30కి వాయిదా వేసింది. ఆలోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించారు. సొసైటీ నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సభ్యుడు సునీల్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నందా సూరేపల్లి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ '2024లో 270 మందికి సభ్యత్వం ఇవ్వడంపై ఈ కోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. పాత వారిని తొలగించడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేసినా సహకార శాఖ రిజిస్ట్రార్ పట్టించుకోలేదు. దీంతో హైకోర్టులో పిటిషన్ వేయాల్సి వచ్చింది'అని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ప్రక్రియలో కోర్టులో జోక్యం చేసుకోలేవని సహకార శాఖ తరఫు న్యాయవాది హేమేంద్రనాథ్‌రెడ్డి వాదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఓటర్ల జాబితాపై పలు పిటిషన్లు, ధిక్కరణ పిటిషన్లపై ఇదే కోర్టు విచారణ చేపడుతున్నందున జోక్యం చేసుకోవచ్చన్నారు. పలు సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావిస్తూ ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

# పెద్దల సభలో తెలంగాణ పంచాయితీ



ఆ వ్యాఖ్యలు అభ్యంతకరం: కేఆర్ సురేశ్‌రెడ్డి

'కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ'కేంద్ర జలశక్తి మంత్రి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకోకుండా తెలంగాణ ప్రభుత్వం సొంత నిధులతో నిర్మించిన ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కనీస అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సభను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించి క్షమాపణ చెప్పాలని, లేకుంటే సభాహక్కుల ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సురేశ్‌రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్లే మేడిగడ్డ బరాజ్‌లోని రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయన్నారు. తెలంగాణకు జాతీయ ప్రాజెక్టు, ఐటీఐఆర్ కారిడార్, స్టీల్ ఫ్యాక్టరీ, మైనింగ్ యూనివర్సిటీలతోపాటు వెనుకబడిన ప్రాంతాలకు రావాల్సిన రూ.900 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు

బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ కిషన్‌రెడ్డి

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'భద్రాచలం గ్రామాలను ఏపీలో కలపడం కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టంలోనే ఉంది. అప్పట్లో సోనియాగాం□దీతో డిన్నర్ చేసి, ఆమె కాళ్లు పట్టుకున్న కేసీఆర్.. అప్పుడెందుకు ఆ గ్రామాల గురించి అడగలేదు? ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు? కేంద్రం నుంచి పైసా తీసుకోలేదని చెబుతున్నారు. మరి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి కేసీఆర్ దుబాయ్‌లో నోట్లు ఏమైనా ముద్రించారా? అది కేసీఆర్ ఇంట్లో డబ్బు కాదు, ప్రజల డబ్బు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధులు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఒక ఏటీఎంలా మారిపోయింది. ఎన్నికల ముందు కాళేశ్వరంపై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు ఆ పనిచేయడం లేదు'అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

అది ఎలాగూ అమరావతే ఎంపీ రేణుకాచౌదరి

పెట్టరా పేరు అమరావతి.. లేకపోతే పిలవరా 'కమ్మ'రావతి అంటూ రాజధాని అమరావతి పేరు చుట్టూ సాగుతున్న రాజకీయాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రేణుకా చౌదరి తనదైన శైలిలో స్పందించారు. 'అది ఎలాగూ అమరావతే. నేను అప్పటి ముఖ్యమంత్రితో కూడా చెప్పాను.. 'పెట్టరా పేరు అమరావతి.. లేకపోతే పిలవరా పేరు కమ్మరావతి.. పెట్టు పేరు!'అని నేనే అన్నాను. వారికి (కేంద్రానికి) అంత ధైర్యం ఉంటే, చెప్పింది అమలు చేసే సాహసం కూడా చేయమనండి. ఇది కేవలం ఒక కాస్మెటిక్ టచ్ (కంటితుడుపు చర్య) మాత్రమే.'అన్నారు. 'కేంద్ర ప్రభుత్వం ఏపీ పునర్విభజన చట్టాన్ని కేవలం తన మిత్రపక్షాలకు (కూటమికి) మేలు చేసేందుకే వాడుకుంటోంది. అదే చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను మాత్రం ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది'అని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రేణుకాచౌదరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భద్రాచలం సరిహద్దుల్లోని ఏటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె సభలో ఆవేదన వ్యక్తం చేశారు.

ఆ ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలి: ఎంపీ వద్దిరాజు

సూపర్‌బజార్ (కొత్తగూడెం): ఆంధ్రప్రదేశ్ విభజన సమయాన భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామాలను ఏపీలో విలీనం చేశారని, ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కోరారు. అన్నదమ్ముల్లా విడిపోయి రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసుకుందామనేది మొదటి నుంచి తమ పార్టీ విధానమని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీకి మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మంత్రి కిషన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ జాబిల్లి దరికి..

**ఉత్కంఠ క్షణాలను దాటి..**

ఆర్టెమిస్2 మిషన్‌లో భాగంగా శక్తిమంతమైన స్పేస్ లాంచ్ సిస్టమ్ (ఎస్‌ఎల్‌ఎస్) రాకెట్.. నలుగురు వ్యోమగాములున్న ఒరాయన్ క్యాప్సూల్‌తో ఫ్లోరిడాలో కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నిప్పులు కక్కుతూ నింగిలోకి దూసుకెళ్లింది. వేలమంది గుమిగూడి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. 1960లు, 70ల నాటి అపోలో యాత్రలను ఆర్టెమిస్2 గుర్తుకుతెచ్చింది. ఈ ఏడాది ఆరంభంలో కౌంట్‌డౌన్ పరీక్ష వేళ ఎస్‌ఎల్‌ఎస్‌లో ప్రమాదకర హైడ్రోజన్ లీకేజీ సమస్య తలెత్తింది. దీంతో గురువారం మళ్లీ అలాంటి ఇబ్బందేమైనా ఎదురవుతుందేమోనన్న ఆందోళన కొంత శాస్త్రవేత్తల్లో కనిపించింది. అదేమీ లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎస్‌ఎల్‌ఎస్‌లో 26 లక్షల లీటర్ల ఇంధనాన్ని నింపారు. ఇంధనం లీక్ కాకపోయినప్పటికీ.. ప్రయోగం చివరి క్షణాల్లో బ్యాటరీ సెన్సర్లు సరిగా పనిచేయకపోవడం, రాకెట్ ఫ్లైట్ టర్మినేషన్ సిస్టమ్‌కు ఆదేశాలు అందకపోవడం వంటి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాటిని శాస్త్రవేత్తలు సత్వరమే సరిచేయడంతో.. ప్రయోగం సాఫీగా సాగింది. ప్రయోగం తర్వాత కొద్దిసేపు మొరాయించిన టాయిలెట్.. తర్వాత తిరిగి పనిచేయడం ప్రారంభించింది. నింగిలోకి దూసుకెళ్లాక దాదాపు గంట ప్రయాణం తర్వాత వ్యోమగాములు ఎగువ భూకక్ష్యలోకి ప్రవేశించారు. ఒకరోజు పాటు వారు పుడమి చుట్టూ పరిభ్రమిస్తారు. ఓరియన్ క్యాప్సూల్ ప్రధాన ఇంజిన్‌ను శుక్రవారం మండిస్తారు. దీంతో అది గురుత్వాకర్షణ శక్తిని తప్పించుకొని.. చంద్రుడి దిశగా ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఎగువ భూకక్ష్యలో వ్యోమగాములు క్యాప్సూల్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకొని పరీక్షిస్తారు.

**జాబిల్లి ఆవలకు..**

ఒరాయన్ క్యాప్సూల్ వచ్చే సోమవారం చంద్రుడికి అత్యంత చేరువగా వెళ్తుంది. ఆ సమయంలో వెలుతురు బాగుంటే.. వ్యోమగాములు జాబిల్లిని నిశితంగా చూడొచ్చు. చంద్రుడికి ఆవల 6,400 కిలోమీటర్ల వరకూ వారు వెళ్తారు. దీంతో భూమి నుంచి అత్యంత ఎక్కువ దూరం వెళ్లిన వ్యక్తులుగా ఆర్టెమిస్2 వ్యోమగాములు రికార్డు పుటల్లోకెక్కుతారు. జాబిల్లి ఆవలకు వెళ్లాక వెనుదిరిగి నేరుగా పసిఫిక్ మహాసముద్రంలో వారు దిగుతారు. ఈ మిషన్‌లో వారు సూర్యగ్రహణాన్నీ కళ్లజోళ్ల సాయంతో వీక్షిస్తారు. 53 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చేపట్టిన తొలి మానవసహిత చంద్రమండల యాత్ర ఇది. మానవరహిత ఆర్టెమిస్1 మిషన్‌ను నాసా 2022 నవంబరులో చేపట్టింది. అయితే అందులో లైఫ్ సపోర్ట్ సాధనాలు, వాటర్ డిస్పెన్సర్, టాయిలెట్ వంటి సదుపాయాలు లేవు. ఆర్టెమిస్2లో వాటిని జోడించారు. ఆర్టెమిస్2 కమాండర్‌గా రీడ్ వైజ్‌మాన్ వ్యవహరిస్తున్నారు. ఆయనతోపాటు పైలట్ విక్టర్ గ్లోవర్, మరో ఇద్దరు వ్యోమగాములు క్రిస్టీనా కోచ్, జెరెమీ హాన్సన్ ఈ మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లారు. వీరిలో హాన్సన్ మినహా మిగతా ముగ్గురూ అమెరికన్లే. జాబిల్లి దిశగా చేపట్టిన మానవసహిత యాత్రలో పాలుపంచుకున్న తొలి మహిళగా క్రిస్టీనా కోచ్ రికార్డు సృష్టించారు.

# ఏ పేదోడూ ఆఫీసుల చుట్టూ తిరగొద్దు



ఈకబురు, ఆమనగల్లు: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే సమీకృత భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో గురువారం సమీకృత భూభారతి పోర్టల్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేశ్‌కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ నేతలు అభివృద్ధి పేరుతో ప్రజల ఆస్తులను దోచుకున్నారని, వారు టెర్రరిస్టుల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారి భూబాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఐదు మండలాలలో సమీకృత భూభారతి పోర్టల్‌ను గురువారం నుంచి అమలు చేస్తున్నామని, 45 రోజుల పాటు పరిశీలించిన తర్వాత అవసరమైన మార్పులు, చేర్పులతో జిల్లాకు ఒక మండలంలో పోర్టల్‌ను అమలు చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఏ పేదోడు ఏ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఏ అధికారి దగ్గరకు వెళ్లి ప్రాధేయపడాల్సిన అవసరం ఉండకూడదని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో పోర్టల్‌లో లాగిన్ అయితే అన్ని సేవలు పొందొచ్చని వివరించారు. రాష్ట్రంలో ఉన్న సాదా బైనామాలకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత లేకుండా 5,300 మందికి రెండు విడతల్లో ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి మండలానికి 4 నుంచి ఆరుగురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించామని తెలిపారు. భూముల సర్వే విషయంలో పాత పద్ధతులకు స్వస్తి పలికి రోవర్లతో కచ్చితమైన సర్వే చేయిస్తున్నామని, ఇప్పటికే 411 రోవర్లు ఉన్నాయని మరో 400 రోవర్లు రాబోతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, డీఏఓ ఉషారాణి, డీఈఓ సుశీందర్‌రావు, డీఎంహెచ్ఓ డా.లలితాదేవి, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ఫయీం ఖాద్రి, మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్, టీపీసీసీ నేతలు బాలాజీసింగ్, అయిల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# గ్రూప్–1 నియామకాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్

ఈకబురు, న్యూఢిల్లీ: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చేపట్టిన 563 గ్రూప్-1 పోస్టుల నియామకాలకు ఉన్న న్యాయపరమైన అడ్డంకులు ఎట్టకేలకు తొలగిపోయాయి. ఈ నియామక ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. గ్రూప్-1 నియామకాలకు ఆమోదం తెలుపుతూ గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు గురువారం తుది తీర్పును వెలువరించింది. గ్రూప్-1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ పి. ఆదిత్య తదితరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం.. నియామక ప్రక్రియలో కమిషన్ అనుసరించిన విధానాలను తప్పుబట్టలేమని స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నియామకాలను సమర్థించిందని.. ఆ తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెబుతూ పిటిషన్లను కొట్టేసింది.

పారదర్శకంగా 'ట్రిపుల్ ఎవాల్యుయేషన్'

విచారణ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్‌రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. నియామక ప్రక్రియలో కమిషన్ అత్యంత పారదర్శకత పాటించిందని కోర్టుకు వివరించారు. మెయిన్స్ మూల్యాంకనంలో అత్యంత శాస్త్రీయమైన 'ట్రిపుల్ ఎవాల్యుయేషన్'(మూడంచెల మూల్యాంకనం) విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు. మూల్యాంకనకర్తలు మా ర్కులు వేసేటప్పుడు ఉండే వ్యత్యాసాలను (కొందరు కఠినంగా, మరికొందరు ఉదారంగా వేయడం) తగ్గించి, అభ్యర్థులకు న్యా యం చేసేందుకే ఈ పద్ధతిని అమలు చేశామన్నారు. మొదటి రెండు విడతల్లో బార్‌కోడ్‌విధానం పాటించామని.. మూడో విడతలో మూల్యాంకనకర్తకు అభ్యర్థి వివరాలు తెలియకుండా ఉండేందుకు, గోప్యతను కాపాడేందుకు మాత్రమే బార్‌కోడ్ వినియోగించలేదని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు వెబ్‌నోట్ల ద్వారా అభ్యర్థులకు సమాచారం అందించామని పేర్కొన్నారు.

నిలబడని పిటిషనర్ల వాదనలు

మూడో విడత మూల్యాంకనంలో బార్‌కోడింగ్ లేకపోవడం వల్లే అక్రమాలకు ఆస్కా రం ఏర్పడిందని.. సుమారు 924 మంది అభ్యర్థుల ఎంపికలో వ్యత్యాసాలు ఉన్నాయ ని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. జవాబుల 'కీ'లోనూ లోపాలు ఉన్నాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వాదనల సందర్భంగా మూల్యాంకన విధానం, బార్‌కోడింగ్ మినహాయింపు తదితర సాంకేతిక అంశాలపై కమిషన్‌ను ప్రశ్నించిన ధర్మాసనం.. టీజీపీఎస్సీ దాఖలు చేసిన అఫిడవిట్లను, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిషన్ వాదనలతో ఏకీభవించిన న్యాయ స్థానం.. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని నిర్ధారించుకున్న అనంతరం పిటిషన్లను కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

# రాయదుర్గంలో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి

**భార్యను హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి ఈ మధ్యే బెయిల్ పై విడుదల**

ఈ-కబురు, శేరిలింగంపల్లి : భార్యను హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి ఈ మధ్యే బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తి రాయదుర్గం గుట్టల్లో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

మియాపూర్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో నివాసం ఉంటూ ఇసుక వ్యాపారం చేసే రాజు మద్యానికి బానిసగా మారి భార్య విజయలక్ష్మితో తరచూ గొడవ పడేవాడు. డిసెంబర్ 27వ తేదీన రాజు, విజయలక్ష్మి కలిసి రాజు తమ్ముడు ఇంటికి కారులో బయలుదేరారు. ఇద్దరి మధ్య గొడవ జరుగగా కోపంతో రాజు భార్య విజయలక్ష్మి మెడ పట్టుకొని ముఖం పై చేతితో పిడిగుద్దుల వర్షం కురిపించడంతో విజయలక్ష్మి మృతి చెందింది. ఈ కేసులో మియాపూర్ పోలీసులు రాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. కాగా ఈమధ్యే జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చిన రాజు గురువారం రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిర్మానుష్య ప్రదేశంలో ఉన్న గుట్టల్లో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాజు మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కాట శ్రీనివాస్ గౌడ్ హౌజ్ అరెస్ట్..

- భీరంగూడ ఆలయానికి వెళ్లే ప్రయత్నం.. అరెస్టు చేసిన పోలీసులు
- కాట నివాసం వద్ద ఉద్రిక్తత.. భారీగా చేరుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- గృహ నిర్బంధం ప్రజాస్వామ్య విరుద్ధమన్న కాట శ్రీనివాస్



కాట శ్రీనును అరెస్టు చేసి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు



పోలీసుల గృహ నిర్బంధంలో కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన భార్య కాట సుధా

ఈ-కబురు, పటాన్‌చెరు :
పటాన్‌చెరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు గురువారం తెల్లావారు జామున హౌజ్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి విసిరిన సవాల్ ప్రకారం ఉదయం 11 గంటలకు భీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కాటను పోలీసులు ముందస్తుగానే అడ్డుకున్నారు. తడి బట్టలతో గుళ్లోకి వచ్చి తనపై చేసిన ఆరోపణలను నిజాయితీగా నిరూపించుకోవాలని కాట శ్రీనివాస్ బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఉదయం శివాలయానికి వెళ్లేందుకు రెడీ అయిన కాటను రామచంద్రాపురం పోలీసులు గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆరోపణలు, సవాళ్లు నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోగా కాట పోలీసుల తీరును తప్పుపట్టారు. తన మాటను నిలబెట్టుకునేందుకు శాంతియుతంగా గుడికి వెళ్తుండగా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఎన్ని రకాలుగా అడ్డంకులు సృష్టించినా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డని వదిలే ప్రసక్తే లేదని, చేసిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని హెచ్చరించారు. ప్రజలన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు.

**కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట.. ఉద్రిక్తత :**
కాట శ్రీనివాస్ గౌడ్‌ను హౌజ్ అరెస్ట్ చేసిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద అక్కడికి చేరుకొని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. కాటకు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీగా కార్యకర్తలు అక్కడికి చేరుకోవడంతో పోలీసులు అదనపు సిబ్బందిని మోహరించారు. దాంతో కాట శ్రీనును అక్కడి నుండి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రత్నించిన పోలీసులను కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. శాంతియుతంగా గుడికి వెళ్తుంటే అడ్డుకోవడం ఏంటని పోలీసులతో గొడవకు దిగడంతో అక్కడ పరిస్థితి రణరంగంగా మారింది. వెంటనే కాటను అక్కడి నుండి తరలించడంతో వాతావరణం సద్దుమణిగింది.



కాట నివాసం వద్ద ఉద్రిక్తత పరిస్థితి



పోలీసుల చర్యలకు నిరసనగా కార్యకర్తల నినాదాలు

# త్వరలోనే ఖేల్ ఖతం

తమ లక్ష్యాలన్నీ ఇప్పటివరకు నెరవేరాయని, కొన్నిసార్లు లక్ష్యం కంటే ఎక్కువే సాధించామని చెప్పారు. స్వల్పకాలంలో ఇరాన్ వరుస దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. రాబోయే రెండు మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర స్థాయిలో దాడులకు దిగబోతున్నామని హెచ్చరించారు. రెండు వారాల్లో యుద్ధం ముగిసిపోవచ్చని సంకేతాలిచ్చారు. శత్రువును ఈసారి గట్టిగా దెబ్బ కొడతామన్నారు. వారిని (ఇరాన్) రాతియుగంలోకి తిరిగి తీసుకెళ్తామని, ఎందుకంటే వారు ఆ యుగానికి చెందినవారేనని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై యుద్ధంలో తమ జవాన్లు సైతం మరణిస్తున్నారని ట్రంప్ గుర్తుచేశారు అయినప్పటికీ వెనక్కి తగ్గబోమని, చేయాల్సిన పనిని చాలా వేగంగా, కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. లక్ష్యానికి చాలా చేరువలోకి వచ్చేశామని ఉద్ఘాటించారు. అయితే, ఇరాన్‌పై భూతల దాడుల గురించి ట్రంప్ ప్రస్తావించలేదు. నాటో కూటమి తీరుపైనా స్పందించలేదు. నాటో దేశాలు తమకు సహకరించడం లేదని ఆయన కొన్నిరోజులుగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌తో చర్చల గురించి కూడా మాట్లాడలేదు. ట్రంప్ తన ప్రసంగంలో ఇంకా ఏం చెప్పారంటే..

హార్ముజ్‌ను స్వాధీనం చేసుకోండి

"అమెరికా సైన్యం గతంలో ఎన్నో యుద్ధాల్లో పోరాటం సాగించింది. ఇరాన్‌పై పోరు 32 రోజులకు చేరింది. ఈ యుద్ధం ముగించడానికి కొంత సమయం పడుతుంది. రెండు ప్రపంచ యుద్ధాలు, కొరియా, వియత్నాం, ఇరాక్ యుద్ధాలు సంవత్సరాలపాటు కొనసాగాయి. ఇరాక్ యుద్ధభూమిలో అమెరికా సాయుధ బలగాలు వేగవంతమైన, నిర్ణయాత్మకమైన, తిరుగులేని విజయాలు సాధించాయి. అమెరికా సైనిక చర్య చాలా శక్తివంతమైనది, అద్భుతమైనది. అమెరికా అత్యంత శక్తివంతమైన దేశం అనే సంగతి మర్చిపోవద్దు.

ఇరాన్‌లోని యురేనియం స్వాధీనం చేసుకోవడానికే ఈ యుద్ధం ప్రారంభించామన్న వాదనలో నిజం లేదు. ఇరాన్ అణు కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేశాం. అక్కడున్న అణు ధూళి దగ్గరికి చేరడానికి కొన్ని నెలల సమయం పడుతుంది. ఇరాన్ అణు కార్యక్రమాలపై ఉపగ్రహాలతో నిఘా కొనసాగుతుంది. మరోసారి అణ్వస్త్రాల ఆలోచన చేస్తే క్షిపణులతో చావుదెబ్బ కొడతాం. హార్ముజ్ విషయంలో ప్రపంచదేశాలు ఇప్పటిదాకా వాయిదా వేసుకున్న ధైర్యాన్ని కూడగట్టుకోవాలి. వెంటనే వెళ్లి ఆ జలసంధిని చేజిక్కించుకోవాలి.

ఈ యుద్ధం.. భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి

నా అధ్యక్ష పదవీకాలంలో గత ఐదేళ్లుగా అమెరికా విజయాలు సాధిస్తూనే ఉంది. ఇప్పుడు మునుపెన్నడూ లేనట్టి ఘన విజయం సాధించబోతున్నాం. అమెరికాతోపాటు ప్రపంచ భద్రత కోసమే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ప్రారంభించాం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడానికి ఎంతమాత్రం వీల్లేదు. అలాంటి ఆయుధాలు ఉండడం మనకు భరించలేని ముప్పు అవుతుంది. గత ఏడాది ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేశాం.

అయినా సరే అక్కడ అణ్వాయుధ కార్యకలాపాలు ఆగడం లేదు. మరోచోట అణు కేంద్రాలు నిర్మించాలని చూస్తున్నారు. అణ్వాయుధాలపై ఇరాన్‌కు ఆశలు చావడం లేదు. నేరుగా అమెరికా భూభాగంపై దాడిచేసేలా బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ తయారు చేస్తోంది. ఇరాన్‌పై యుద్ధంతో అమెరికాకు తప్పనిసరిగా మేలు జరుగుతుంది. అమెరికా మరింత మెరుగైన స్థితిలో ఉంటుంది. ఇది మీ పిల్లలు, మీ మనవళ్ల భవిష్యత్తు కోసం పెడుతున్న నిజమైన పెట్టుబడి" అని ట్రంప్ తమ దేశ పౌరులకు తేల్చిచెప్పారు.

అమెరికన్లకు అంత ఓపిక ఉందా?

ఇరాన్‌పై యుద్ధం కొనసాగించడానికి అమెరికా ప్రజలకు ఓపిక ఉందో లేదో తనకు తెలియదని ట్రంప్ అన్నారు. బుధవారం వైట్‌హౌస్‌లో ఈస్టర్ విందు కార్యక్రమంలో అతిథులతో ఆయన ముచ్చటించారు. ఇరాన్ చమురును అత్యంత సులభంగా స్వా□దీనం చేసుకోగల సత్తా అమెరికాకు ఉందని చెప్పారు. కానీ, అలాంటి ప్రయత్నం పట్ల అమెరికన్లలో తగినంత సహనం ఉన్నట్లు కనిపించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. యుద్ధం ముగిసిపోవాలని వారు కోరుకుంటున్నారని ఆక్షేపించారు. ఇరాన్ చమురును తీసుకురావడానికే తాను ఇష్టపడుతున్నానని తెలిపారు. కానీ, తమ ప్రజలు మాత్రం ఇరాన్‌లో గెలిచేసి, ఇంటికి తిరిగి రండి అంటున్నారని విమర్శించారు. వారే అలా అంటే ఇక తాను చేసేది ఏముంటుందని నిర్వేదం వ్యక్తంచేశారు.

నాటో ఒకకాగితం పులి

హార్ముజ్‌ను తెరిపించడానికి చైనా, జపాన్, దక్షిణ కొరియా దేశాలు చొరవ తీసుకోవాలని ట్రంప్ సూచించారు. కొన్ని ఆసియా దేశాలు అమెరికా చమురు కంటే గల్ఫ్ చమురుపై అధికంగా ఆధారపడుతున్నాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నాటో కూటమిని సైతం దూషించారు. అందులో పనికిమాలిన భాగస్వామ్య దేశాలు ఉన్నాయని మండిపడ్డారు. నాటో ఒక పేపర్ టైగర్ అంటూ ఎద్దేవా చేశారు. నాటోతో తమకు అవసరం లేదని, తమ అవసరమే వారికి ఉంటుందని తేల్చిచెప్పారు. అసలు అమెరికా లేకపోతే నాటో పట్టుకొచ్చేదా? అని ప్రశ్నించారు. ఈస్టర్ విందులో ట్రంప్ మాట్లాడిన వీడియోను ఓ వార్తా సంస్థ సోషల్ మీడియాలో పోస్టుచేసింది.

# హఫీజ్ పేట్ లో ఎన్ఎంజీ సేవా ట్రస్ట్ చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాత్రీనాథ్ గౌడ్ తదితరులు




ఎన్ఎంజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం

**వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు : దాత్రీనాథ్ గౌడ్**

ఈ-కబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ ఫేస్ 1లో గల సాయిబాబా దేవాలయం కమాన్ వద్ద ఎన్ఎంజీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఈ చలివేంద్రాన్ని ఎన్ఎంజీ సేవా ట్రస్ట్ చైర్మన్ నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాత్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవలో ఎన్ఎంజీ సేవా ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. వేసవిలో వాహనదారులు, పాదచారులు దాహార్తితో ఇబ్బందులు పడుతుంటారని, అటువంటి వారి కోసం చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కాగా ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు చలివేంద్రంలో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనప్రియ శ్రీనివాస్, హరికృష్ణ, సుధాకర్ దాస్, సుధీర్, తరుణ్, శ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.167 కోట్లు పలికిన రాజా రవివర్మ చిత్తరువు



ఈకబురు, దిల్లీ: ప్రముఖ భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ గీసిన యశోద, చిన్ని కృష్ణుడు ఉన్న తైలవర్ణ చిత్రం అరుదైన రికార్డు సృష్టించింది. వేలంలో రూ.167.20 కోట్లకు అమ్ముడైంది. బుధవారం ముంబయిలో 'సాఫ్రాన్ ఆర్ట్స్ స్ప్రింగ్ లైవ్ ఆక్షన్'ను నిర్వహించారు. రవివర్మ చిత్రాన్ని దక్కించుకొనేందుకు అనేకమంది పోటీపడ్డారు. పారిశ్రామిక వేత్త, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ సైరస్ పూనావాలా దీన్ని దక్కించుకున్నారు. 1890లలో గీసిన ఈ చిత్రం మాతృప్రేమను ప్రతిబింబిస్తుంది. చిన్ని కృష్ణుడు పాలగిన్నెతో నిరీక్షిస్తుండగా, ఆవు పాలు పితుకుతూ యశోదమ్మ అద్భుతంగా కనిపిస్తుంటారు. గతేడాది ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎం.ఎఫ్. హుస్సేన్ గీసిన గ్రామ్ యాత్ర పెయింటింగ్ రూ.118 కోట్లకు అమ్ముడుపోయింది. అత్యంత ఖరీదైన భారతీయ కళాకృతిగా ఇప్పటివరకు ఇదే కొనసాగగా.. తాజాగా ఆ రికార్డును రవివర్మ చిత్తరువు బద్దలుకొట్టింది. సైరస్ మాట్లాడుతూ.. ఈ జాతీయ సంపదను ప్రజల సందర్శనార్థం అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

# పౌరులే దేవుళ్లు

ఈ తరుణంలో ప్రజలకు అందించే సేవలను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే పౌరులే కేంద్రంగా ప్రజా సర్వీసులను తమ సర్కారు విస్తరిస్తోందన్నారు. గురువారం దిల్లీలో 'కర్మయోగి సాధనా వారోత్సవం 2026' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు యావత్ దేశంలోని అన్ని స్థాయుల సివిల్ సర్వెంట్లు పౌర కేంద్రక ప్రజా సర్వీసులనే అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పని సామర్థ్యాన్ని పెంచేందుకు కర్మయోగి సాధనా వారోత్సవం దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.

# బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ : గంగాధర్ రెడ్డి



హనుమంతుడి ప్రత్యేక పూజల్లో గంగాధర్ రెడ్డి తదితరులు

**గచ్చిబౌలి పరిధిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**

ఈకబురు, శేరిలింగంపల్లి : పట్టుదలకు, కార్యదీక్షకు, స్వామి భక్తికి మారుపేరు హనుమంతుడని గచ్చిబౌలి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. రామ భక్తుడు హనుమాన్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల శ్రీ శ్రీ వీరాంజనేయ దేవాలయంలో గురువారం నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయదుర్గంలో గల ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త సాంబశివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ తో కలిసి పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతిని వానర దేవుడు, శ్రీరాముని అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారన్నారు. హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని, చెడుపై విజయం సాధించడంలో సహాయ పడుతుందని అన్నారు. హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యుడు శ్రీరామ్ నాయక్, బ్రిక్స్ స్కైవుడ్స్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ బి ఆర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, ప్రకాశ్, మణి, శ్రీశైలం, ఉమ మహేష్, వినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## మహీంద్రా వాహనాల ధరల పెంపు





ఈనెల 6 నుంచి విద్యుదేతర ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల ధరలను 2.5% వరకు పెంచనున్నట్లు మహీంద్రా అండ్ మహీంద్రా గురువారం ప్రకటించింది. సంప్రదాయ ఇంధన ఇంజిన్ల (ఐసీఈ)తో నడిచే ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల సగటు ధరలు 1.6% పెరుగుతాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. మోడల్, వేరియంట్‌ను బట్టి ధరల పెంపు వేర్వేరుగా ఉంటుందని పేర్కొంది. కంపెనీ ఇటీవల ఆవిష్కరించిన ఎక్స్‌యూవీ 7ఎక్స్‌ఓ వాహనం ధర తొలి 40,000 మంది కొనుగోలుదార్లకు మాత్రం పెరగదని, ఇతరులకు పెంపు వర్తిస్తుందని వివరించింది.

**ఓలా రోడ్‌స్టర్ ధర రూ. 60,000 తగ్గింది .....**
విద్యుత్తు మోటార్‌సైకిల్ రోడ్‌స్టర్ 9.1 కేడబ్ల్యూహెచ్ ధరను రూ.60,000 తగ్గిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించింది. సంస్థ సొంతంగా అభివృద్ధి చేసి, ఉత్పత్తి చేస్తున్న 4680 బ్యాటరీసెల్ ధరకు అనుగుణంగా ఈ బైక్ ధరను తగ్గిస్తున్నట్లు వివరించింది. గిగాఫ్యాక్టరీలో సెల్ ఉత్పత్తి పెరిగే కొద్దీ, వ్యయాలు తగ్గుతున్నాయని, ఈ ప్రయోజనాన్ని కొనుగోలుదార్లకు బదిలీ చేస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. ఇప్పటివరకు ఈ బైక్ ధర రూ.1,89,999 కాగా, ఇకపై రూ.1,29,999 అవుతుంది. కొన్ని ఛానళ్ల ద్వారా, పరిమిత సంఖ్యలో వాహనాలే ఈ ధరకు లభిస్తాయని సంస్థ పేర్కొంది. ఏప్రిల్ 3న సాయంత్రం 6:00 9:00 గంటల మధ్య సంస్థ వెబ్‌సైట్‌లో ఈ బైక్‌ను బుక్ చేసుకోవచ్చు.

# రూపాయి తెచ్చిన లాభాలు

**-152 పైసలు పెరిగిన భారత కరెన్సీ**

**-13 ఏళ్ల తరవాత ఒకరోజులో గరిష్ఠ లాభమిది**

**-కనిష్ఠాల నుంచి 2,000 పాయింట్లు పుంజుకున్న సెన్సెక్స్**

**-ఎఫ్ఐఐ అమ్మకాలు.. రూ.9931.13 కోట్లు**

**-డీఐఐ కొనుగోళ్లు.. రూ.7208.41 కోట్లు**




రూపాయిలో స్పెక్యులేటివ్ ట్రేడ్ నియంత్రణకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టడంతో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ గణనీయంగా పుంజుకుంది. గురువారం రూపాయి ట్రేడింగ్ డాలర్‌తో పోలిస్తే 94.62 వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత 188 పైసలు పెరిగి 92.82 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 152 పైసల లాభంతో 93.18 వద్ద ముగిసింది. 2013 తర్వాత డాలర్‌తో పోలిస్తే, రూపాయి విలువకు అత్యధిక ఒక రోజు లాభం ఇదే. రూపాయి గణనీయంగా పుంజుకోవడం స్టాక్ మార్కెట్‌కు ఎనలేని సానుకూలత తెచ్చిపెట్టింది. భారీ నష్టాలతో ఆరంభమైన సెన్సెక్స్, రోజులో కనిష్ఠ స్థాయి నుంచి సుమారు 2,000 పాయింట్లు కోలుకుని, లాభాల్లో ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లూ ఇందుకు ఉపకరించాయి. బ్రెంట్ ముడి చమురు 7.67% పెరిగి 108.90 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణిలోనే ఆరంభమయ్యాయి. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.36,000 కోట్లు పెరిగి రూ.422.37 లక్షల కోట్ల (4.53 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

**భారీ నష్టాలతో ఆరంభమై..** బీఎస్ఈ సెన్సెక్స్ 872 పాయింట్ల నష్టంతో 72,262.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,134.32) ఆరంభమైంది. ఆ తర్వాత నష్టం 1588 పాయింట్లకు చేరి, సూచీ 71,545.81 పాయింట్లకూ దిగివచ్చింది. అక్కడ నుంచి పుంజుకుంటూ వచ్చిన సూచీ.. చివరకు 185.24 పాయింట్ల లాభంతో 73,319.55 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే గరిష్ఠమైన 73,568.54 ప్రకారం చూస్తే.. కనిష్ఠ స్థాయి నుంచి సూచీ 2,023 పాయింట్లు పుంజుకుంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 33.70 పాయింట్లు పెరిగి 22,713.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 22,182.55 వద్ద కనిష్ఠాన్ని; 22,782.30 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మూడు రోజులే ట్రేడింగ్ జరిగిన ఈ వారంలో మొత్తం మీద సెన్సెక్స్ 264 పాయింట్లు; నిఫ్టీ 107 పాయింట్లు నష్టపోయాయి.

**ఐటీ షేర్ల హవా..** సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 11 మినహా మిగతావన్నీ లాభాల్లోనే ముగిశాయి. ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 3.47%, టెక్ మహీంద్రా 2.67%, ఇన్ఫోసిస్ 1.9%, టీసీఎస్ 1.8% అధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.21%, బజాజ్ ఫైనాన్స్ 1.13% పెరిగాయి. ఏషియన్ పెయింట్స్ 2.46%, ఎటర్నల్ 2.13%, సన్‌ఫార్మా 1.96%, ఎన్‌టీపీసీ 1.33%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.31% తగ్గాయి.

**రాణించిన సాయి పేరెంటరల్స్....** సాయి పేరెంటరల్స్ షేరు, ఇష్యూ ధర రూ.392తో పోలిస్తే బీఎస్ఈలో 3.32% అధికంగా రూ.405 వద్ద ఈ షేరు నమోదైంది. చివరకు 3.67% లాభంతో రూ.406.40 వద్ద ముగిసింది. వ్యాపార లక్ష్యాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తూ, నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని, కార్యకలాపాల్లో పారదర్శకత అవలంబిస్తామని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. అనిల్‌కుమార్ తెలిపారు. హెచ్‌బీఎల్ ఇంజినీరింగ్‌కు వారణాసిలోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్ నుంచి రూ.179.79 కోట్ల కాంట్రాక్టు లభించింది. రైలు ఇంజిన్లలో అమర్చే అత్యంత ఆధునిక కవచ్ 4.0 ఆన్‌బోర్డు పరికరాల సరఫరా, పరీక్షలు లాంటి బాధ్యతలను హెచ్‌బీఎల్ చేపట్టనుంది. టెలికాం, పర్యావరణ రంగాల నుంచి రూ.42.50 కోట్ల విలువైన పనులను బొండాడ ఇంజినీరింగ్ దక్కించుకుంది. తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి కమ్యూనికేషన్ టవర్లు, పరికరాల గదుల సరఫరాకు ఆర్డర్ లభించింది.

**నేడు మార్కెట్లకు సెలవు.....** గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ)లకు సెలవు. కమొడిటీ, కరెన్సీ మార్కెట్లూ పనిచేయవు.

## పాన్ కొత్త నిబంధనలివీ



పాన్ ఆర్థిక లావాదేవీల్లో కీలకం.. శాశ్వత ఖాతా సంఖ్య (పాన్). కొత్త ఆర్థిక సంవత్సరంలో దీనికి సంబంధించిన పలు నిబంధనలు మారాయి. కొత్త పాన్ దరఖాస్తు నుంచి పాత వివరాల సవరణ విధానాలను కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) మరింత కఠినతరం చేసింది. అదే సమయంలో, రోజువారీ ఆర్థిక లావాదేవీల పరిమితులను సడలిస్తూ, సామాన్యులకు ఊరటనిచ్చింది. పాన్ కార్డు దరఖాస్తు, సవరణలకు సంబంధించి ఇప్పటివరకూ వాడుతున్న పాత ఫారాలను రద్దు చేస్తూ, వాటి స్థానంలో కొత్త పత్రాలను తీసుకొచ్చింది. దరఖాస్తుదారుల గుర్తింపు, ముఖ్యంగా పుట్టిన తేదీ ధ్రువీకరణ నిబంధనలను కఠినతరం చేసింది. పాన్ దరఖాస్తుకు కొత్త ఫారాలు: కొత్త పాన్ దరఖాస్తుల కోసం గతంలో ఉపయోగించిన 49ఏ, 49ఏఏ ఫారాలను నిలిపివేశారు. వాటి స్థానంలో నాలుగు కొత్త ఫారాలను ప్రవేశపెట్టారు. దరఖాస్తుదారులు తమ హోదాను బట్టి కింది వాటిని ఎంచుకోవాలి.

ఫారం 93: భారతీయ పౌరులు, ప్రవాస భారతీయులకు ఫారం
94: కంపెనీలు, సంస్థలు, ట్రస్టులు వంటి భారతీయ సంస్థలకు ఫారం
95: విదేశీ పౌరులకు (వ్యక్తులు)
ఫారం 96: విదేశీ సంస్థలకు

**పాన్ వివరాల సవరణకు:** ఆదాయపు పన్ను నిబంధనలు 2026, రూల్ 158(12) కింద పాన్ సమాచారం లేదా మార్పుల కోసం సీబీడీటీ కొత్త దరఖాస్తు ఫారాలను నోటిఫై చేసింది. పాన్ కార్డు వివరాలు మార్చుకోవాలనుకునే సాధారణ వ్యక్తులు ఇకపై 'పాన్ సీఆర్01' ఫారాన్ని ఉపయోగించాలి. సంస్థల కోసం 'పాన్ సీఆర్02' ఫారాన్ని నిర్దేశించారు. సవరణ ఫారంలో దరఖాస్తుదారు పేరు, లింగం, పుట్టిన తేదీ, చిరునామా, పాస్‌పోర్ట్ నంబరు, మొబైల్ నంబరు, తల్లిదండ్రుల పేర్లు వంటివి కచ్చితంగా పూరించాలి. పాన్ కార్డుపై తండ్రి లేదా తల్లి పేర్లలో ఎవరి పేరు ముద్రించాలో స్పష్టంగా ఎంచుకోవడం తప్పనిసరి. ఫారాన్ని ఆఫ్‌లైన్‌లో సమర్పించినప్పుడు నలుపు రంగు సిరాతో, ఆంగ్ల పెద్ద అక్షరాల్లోనే నింపాలని ఆదాయపు పన్ను శాఖ సూచించింది. పాన్ కార్డు పోయిన పక్షంలో దరఖాస్తుతోపాటు విధిగా ఎఫ్ఐఆర్ కాపీని జత చేయాల్సి ఉంటుంది.

**ఆధార్ ఒక్కటే చాలదు..** పాన్ దరఖాస్తు ప్రక్రియలో గుర్తింపు కోసం ఆధార్ కార్డు కీలకంగా ఉన్నప్పటికీ, ఇకపై కేవలం ఆధార్‌తో పుట్టిన తేదీని ధ్రువీకరించలేరు. దరఖాస్తుదారులు..మున్సిపల్ అధికారులు జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రం (ముఖ్యంగా అక్టోబరు 1, 2023 తర్వాత జన్మించిన వారికి ఇది తప్పనిసరి)

**పదో తరగతి సర్టిఫికెట్....** పుట్టిన తేదీ స్పష్టంగా ఉన్న పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ గుర్తింపు కార్డు. కొత్త నిబంధనల ప్రకారం.. పాన్‌ఆధార్ అనుసంధానం తప్పనిసరి. ఇలా జత చేయకపోతే పాన్ కార్డులు పనిచేయవు. పనిచేయని పాన్ ఉంటే, అధిక టీడీఎస్ లేదా టీసీఎస్ వర్తిస్తుంది. దరఖాస్తు దశలోనే అన్ని పత్రాల్లో సమాచారం సరిగ్గా ఉండేలా చూసుకుంటే భవిష్యత్తులో పన్నుపరమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# పన్ను విధానం ఏది మంచిది?




ఆదాయపు పన్ను నిబంధనల్లో ఏప్రిల్ 1 నుంచి మార్పులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగులు పాత విధానం నుంచి కొత్త పన్ను విధానంలోకి మారడం ద్వారా ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు విధానాల్లో ఉండే ప్రయోజనాలను ఒకసారి పరిశీలిద్దాం...చాలామంది ఉద్యోగులు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) మినహాయింపు కోల్పోతామనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానంలోకి మారేందుకు సంకోచిస్తుంటారు. కానీ, కొత్త పన్ను విధానంలోకి మారడమే లాభదాయకం అని నిపుణులు సూచిస్తున్నారు. రాబోయే ఒకటి రెండేళ్లలో పాత పన్ను విధానం పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉన్నందున, అందరూ కొత్త పన్ను విధానానికి మారడమే మంచిదని చెబుతున్నారు.

**కొత్త పన్ను విధానంలో..** కొత్త పన్ను విధానం కింద ఏటా రూ.12.75లక్షల వరకూ ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. రిబేటు నిబంధనల కారణంగా రూ.12లక్షల లోపు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం ఉన్న వేతన జీవులు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.75,000 ప్రామాణిక తగ్గింపు అందరు ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి వేతనం రూ.12.75లక్షలు అయితే, అందులో రూ.75వేలు స్టాండర్డ్ డిడక్షన్ కింద పోను పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12 లక్షలకు తగ్గుతుంది. తద్వారా పన్ను భారం సున్నా అవుతుంది. దీంతోపాటు యాజమాన్యం ఉద్యోగులకు ఇచ్చే పన్ను రహిత బహుమతులు, పండగల వోచర్ల పరిమితి రూ.15,000కు పెరిగింది. గతంలో ఇది రూ.5,000గా ఉండేది. ఇది పన్ను పరిధిలోకి రాదు. రూ.12.75 లక్షల పరిమితి దాటినప్పుడు కొత్త పన్ను చట్టం కింద వర్తించే శ్లాబుల ప్రకారం ఆదాయపు పన్ను చెల్లించాల్సి వస్తుంది.

**పాత పన్ను పద్ధతిలో..** అద్దె ఇంట్లో ఉండే ఉద్యోగులకు హెచ్ఆర్ఏ మినహాయింపు లభిస్తుంది. 50 శాతం హెచ్ఆర్ఏ మినహాయింపు పొందే మెట్రో నగరాల జాబితాలో ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరులనూ చేర్చారు. మిగతా నగరాలకు ఈ మినహాయింపు తక్కువగా ఉంటుంది. ఈపీఎఫ్; పీపీఎఫ్; జీవిత బీమా ప్రీమియం, ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్), పిల్లల ట్యూషన్ ఫీజుల కోసం చేసే చెల్లింపులపై రూ.1.5లక్షల వరకూ మినహాయింపు పొందవచ్చు. సొంతంగా, కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల కోసం చెల్లించే బీమా ప్రీమియాలపై పన్ను ప్రయోజనం పొందవచ్చు. ఉన్నత విద్య కోసం తీసుకున్న రుణంపై చెల్లించే వడ్డీకి పూర్తి మినహాయింపు వర్తిస్తుంది. నిర్దేశిత సంస్థలకు చేసే విరాళాలపైనా పన్ను మినహాయింపు పొందవచ్చు. పిల్లల విద్యా భత్యం నెలకు ఒక్కో చిన్నారికి రూ.3,000కు పెరిగింది. గతంలో ఇది రూ.100. ఇది గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు వర్తిస్తుంది. హాస్టల్ ఖర్చుల భత్యం నెలకు రూ.9,000కు పెంచారు.

కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో.. ఒకసారి మీ ఆదాయం ఎంత వరకూ ఉంటుందో మీ కార్యాలయంలో అడిగి తెలుసుకోండి. దాన్ని బట్టి, ఏ పన్ను విధానం మీకు మెరుగ్గా ఉంటుందో అంచనా వేసుకోవచ్చు. గుర్తుంచుకోండి.. మీరు ఏ విషయం అన్నది చెప్పకపోతే.. యాజమాన్యం కొత్త పన్ను విధానంలోనే మీ పన్నును లెక్కించి, టీడీఎస్ చేస్తుంది.

## రిలయన్స్ సెజ్ రిఫైనరీకి ఎగుమతి సుంకం వర్తించదు

### రెవెన్యూ శాఖ అధికారి స్పష్టత

దేశీయంగా ఉత్పత్తి చేసిన డీజిల్, విమాన ఇంధన (ఏటీఎఫ్) ఎగుమతులపై ఇటీవల విధించిన విండ్‌ఫాల్ ట్యాక్స్.. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన సెజ్ రిఫైనరీకి వర్తించదని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. న్యాయపరమైన ఆదేశాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వివరించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో, దేశీయంగా సరఫరాలు మెరుగుపరచేందుకు, ఎగుమతులను నిరుత్సాహ పరచేందుకు మార్చి 26 నుంచి విండ్‌ఫాల్ ఎగుమతి పన్నును ప్రభుత్వం విధిస్తోంది. ఎగుమతులు చేయడం కంటే, దేశీయంగానే ఇంధనాన్ని విక్రయించేందుకు సంస్థలు ప్రాధాన్యమిచ్చేలా చేయాలన్నదే దీని వెనక ప్రభుత్వ ఉద్దేశం. ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం రూపంలో విధించే ఈ విండ్‌ఫాల్ ట్యాక్స్ డీజిల్‌పై లీటరుకు రూ.21.50; ఏటీఎఫ్‌పై లీటరుకు రూ.29.50గా విధించారు. పెట్రోలుకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే 2022లో తొలిసారి విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ప్రవేశపెట్టినప్పుడు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన స్పెషల్ ఎకనమిక్ జోన్ రిఫైనరీకి మినహాయింపు ఇచ్చారు. ఈసారి కూడా రిలయన్స్ రిఫైనరీకి ఆ మినహాయింపు వర్తిస్తుందా? లేదా? అనే దానిపై తొలుత స్పష్టత రాలేదు. రెవెన్యూ శాఖలోని పన్ను పరిశోధనా విభాగ సంయుక్త కార్యదర్శి జైనేంద్ర సింగ్ కాంధారి తాజాగా దీనిపై స్పష్టతనిస్తూ 'న్యాయస్థానాల ఆదేశాల ప్రకారం.. సెజ్ రిఫైనరీలకు ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం, అదనపు ఎక్సైజ్ సుంకం వర్తించబోవ'ని తెలిపారు.

## కఠిన వ్యాపార వాతావరణానికి సిద్ధంగా ఉండండి

### టాటా గ్రూప్ ఉన్నతాధికారులతో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్



పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ఫలితంగా సరఫరా వ్యవస్థలకు అంతరాయం ఏర్పడుతుండటంతో, మరింత కఠిన వ్యాపార వాతావరణానికి సిద్ధంగా ఉండాలని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ గ్రూప్ కంపెనీలకు చెందిన 30 మందికి పైగా సీఈఓలు, మేనేజింగ్ డైరెక్టర్లకు సూచించారు. యుద్ధ పరిణామాలపై గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో.. టాటా గ్రూప్‌నకు సంబంధించి వోల్టాస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్, టైటన్ కంపెనీలకు చెందిన 10,000 మందికి పైగా టాటా ఉద్యోగులు పశ్చిమాసియా ప్రాంతంలో ఉన్నారని చంద్రశేఖరన్ తెలిపారు. వారిని తిరిగి రప్పించే చర్యలను వివరించారని ఒక అధికారి తెలిపారు. సరఫరా అంతరాయాలు, పెరుగుతున్న వస్తువుల ధరల వల్ల గిరాకీ తగ్గుతుందని, నిర్వహణ ఖర్చులు పెరిగి కంపెనీల లాభాలపై ఒత్తిడి పడుతుందని ఆయన వివరించారు. నగదు జాగ్రత్తగా నిర్వహించాలి: కంపెనీలు సామర్థ్యం కంటే తక్కువ ఉత్పత్తికి పరిమితం కావాలని, మౌలిక సదుపాయాల రంగం లేదా నిర్మాణ రంగ కంపెనీల పనులు పూర్తవ్వడంలో ఆలస్యం చోటుచేసుకోవచ్చని తెలిపారు. గిరాకీ మందగించడం, సరఫరా అంతరాయాల వల్ల ప్రాజెక్టులు ఆలస్యం కావడం, చమురు ధరల పెరుగుదల కొరత, కరెన్సీ విలువ హెచ్చుతగ్గులు, లాజిస్టిక్స్ వ్యయాలు వంటి వాటితో కఠిన వ్యాపార వాతావరణానికి సిద్ధంగా ఉండాలని ఛైర్మన్ వారికి సూచించారు. నగదును జాగ్రత్తగా నిర్వహించడంపై దృష్టి సారించాలనీ వివరించారు. ప్రాజెక్టుల ప్రారంభ సమయాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలని, అవసరమైతే కాలపట్టికలను పునఃసమీక్షించుకోవాలని సలహా ఇచ్చారు.

## పెట్రోరసాయనాలపై కస్టమ్స్ మినహాయింపు

### ఔషధ, రసాయన, జౌళి రంగాలకు ఊరట



కీలక పెట్రోరసాయనాల ఉత్పత్తుల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని జూన్ 30 వరకు (మూడు నెలల పాటు) ప్రభుత్వం పరిహరించింది. ఈ 'తాత్కాలిక, లక్షిత ఉపశమనం' వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ.1,800 కోట్ల భారం పడుతుందని, అయితే ఇది ధరల స్థిరత్వం, ఉత్పత్తి, సరఫరా వ్యవస్థల కొనసాగింపునకు దోహదపడుతుందని సీబీఐసీ సభ్యుడు (ట్యాక్స్ పాలసీ) సంజయ్ మంగళ్ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం ఫలితంగా, ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో ఏర్పడిన అంతరాయాల నేపథ్యంలోనే జూన్ 30 వరకు కీలక పెట్రోరసాయనాల ఉత్పత్తులపై పూర్తి కస్టమ్స్ సుంకం మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ప్లాస్టిక్స్, ప్యాకేజింగ్, జౌళి, ఔషధ, రసాయనాలు, వాహన విడిభాగాలు, ఇతర తయారీ విభాగాలు వంటి పెట్రోరసాయనాల ఫీడ్‌స్టాక్, ఇంటర్‌మీడియట్స్‌పై ఆధారపడిన రంగాలు ఈ సుంకం మినహాయింపు ద్వారా ప్రయోజనం పొందనున్నాయి. తుది ఉత్పత్తుల వినియోగదారులకూ ఉపశమనాన్ని అందిస్తుందని పేర్కొంది. ఈ ఉత్పత్తులకు: కస్టమ్స్ సుంకాన్ని మినహాయించిన వస్తువుల్లో మెథనాల్, అన్‌హైడ్రస్ అమ్మోనియా, టోలున్, స్టైరీన్, డైక్లోరో మీథేన్ (మెథలీన్ క్లోరైడ్), వినైల్ క్లోరైడ్ మోనోమర్, పాలీ బ్యూటాడియన్, స్టైరీన్ బ్యూటాడియన్, అన్‌సాచ్యురేటెడ్ పాలిస్టర్ రెసీన్లు ఉన్నాయి.

## హనుమాన్ జయంతి సందర్భంగా...



రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న తాజా పాన్ ఇండియన్ మూవీ 'పెద్ది'. 'ఉప్పెన' మూవీ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. క్రీడల నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. క్రికెట్, కుస్తీ వంటి క్రీడలతో పాటు కబడ్డీ కూడా ఈ సినిమాలో ఉంటుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని 'పెద్ది' నుంచి రామ్ చరణ్ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

## రివ్యూ : బైకర్.. శర్వానంద్ స్పోర్ట్స్ యాక్షన్ మూవీ

# మెప్పించిందా?




**చిత్రం: బైకర్; తారాగణం:** శర్వానంద్, మాళవిక నాయర్, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి తదితరులు; సంగీతం: జిబ్రాన్; ఛాయాగ్రహణం: జె యువరాజ్; ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్; కూర్పు: అనిల్ కుమార్ పి; కళ: ఎ పనీర్ సెల్వం; నిర్మాతలు: వంశీప్రమోద్; సమర్పణ: విక్రమ్; సంస్థ: యువి క్రియేషన్స్; రచన, దర్శకత్వం: అభిలాష్ రెడ్డి; విడుదల: 3 ఏప్రిల్ 2026. భారతీయ తొలి మోటోక్రాస్ రేసింగ్ సినిమాగా బైకర్ విడుదలకు ముందే అందరి దృష్టినీ ఆకర్షించింది. రేసర్‌గా యువ కథానాయకుడు శర్వానంద్, ఆయనకు తండ్రిగా సీనియర్ హీరో రాజశేఖర్ నటించడం ఈ సినిమాని మరింత ప్రత్యేకంగా మార్చింది. ట్రైలర్‌లో విజువల్స్, సాంకేతిక ప్రమాణాలు ఆకట్టుకున్నాయి. బలమైన ప్రచారంతోపాటు అంచనాల మధ్య గురువారం రాత్రి ప్రత్యేక ప్రదర్శనలతోనే మొదలైంది బైకర్ సందడి. మరి ఎలా ఉందో తెలుసుకునే ముందు కథేమిటో చూద్దాం...

**--కథేంటంటే?.....** సునీల్ నారాయణ్ అలియాస్ బుల్లెట్ సునీల్ (రాజశేఖర్) మాజీ మోటోక్రాస్ రేసర్. క్రికెట్‌కే కాకుండా, భారతదేశంలో మోటోక్రాస్ రేసింగ్ క్రీడకూ గుర్తింపు తీసుకు రావాలనేది ఆయన తపన. అందుకే మోటోక్రాస్ రేసర్లని తీర్చిదిద్దే పనిలో ఉంటాడు. ఆయన తనయుడే విక్కీ అలియాస్ వికాస్ నారాయణ్ (శర్వానంద్). తండ్రి దగ్గరే శిక్షణ పొంది మోటోక్రాస్ రేసర్‌గా రాటుదేలతాడు విక్కీ. తండ్రి కన్న కలని నెరవేర్చేందుకు విక్కీ అంతర్జాతీయ స్థాయి రేసింగ్‌లో పాల్గొంటాడు. ట్రాక్‌పై జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా విక్కీ మూడో స్థానంతో సరిపెట్టుకోవల్సి వస్తుంది. ఆ తర్వాత విక్కీ అనూహ్యంగా రేసింగ్‌కు దూరం కావాలని నిర్ణయించుకుంటాడు. తండ్రీ తనయుల మధ్య దూరాన్ని పెంచిన ఆ నిర్ణయం వెనక అసలు కారణమేమిటి? విక్కీ జీవితంలోకి వచ్చిన అనన్య (మాళవిక నాయర్) ఎవరు? కొన్నేళ్లపాటు రేసింగ్‌కీ, కన్న తండ్రికీ దూరంగా గడిపిన విక్కీ మళ్లీ ట్రాక్‌పైకి రావాలనుకోవడానికి దారి తీసిన పరిస్థితులు ఎలాంటివి? తండ్రీ తనయులు మళ్లీ కలిశారా లేదా? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**--ఎలా ఉందంటే?.....** క్రీడా ప్రధానమైన సినిమాల్లో కథల కంటే కూడా అవి సాగే విధానమే కీలకం. కథలు చాలా వరకూ ఊహకు అందుతూ, వాటిదైన ఒక ఫార్ములాని గుర్తు చేస్తూ ఉంటాయి. ఇక నిజ జీవితాలతో ముడిపడిన కథలైతే చెప్పాల్సిన అవసరమే లేదు. తెలిసిన సంఘటనలు, పాత్రలు తెరపైన కనిపిస్తుంటాయి. అందుకే ఈ సినిమాల్లో కథ చెప్పాలన్న ప్రయత్నం కంటే, ఆయా క్రీడల్లోని డ్రామా, పాత్రల మధ్య సహజమైన సంఘర్షణ, భావోద్వేగాలపైనే ప్రధానంగా దృష్టి పెడుతుంటారు దర్శకులు. బైకర్ సినిమాలోనూ ఆ ప్రయత్నమే కనిపిస్తుంది. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యం ఈ సినిమాకి కొత్తదనాన్ని పంచింది. రేసింగ్ సన్నివేశాల్ని విజువల్‌గా అత్యున్నత ప్రమాణాలతోనూ, థ్రిల్లింగ్‌గానూ తెరపైకి తీసుకొచ్చిన విధానం ఈ సినిమాకి కలిసొచ్చింది. అత్యంత కీలకమైన సంఘర్షణ, భావోద్వేగ కోణమే అంతగా ప్రభావం చూపించలేదు. కథానాయకుడు రేసింగ్ వదులుకోవడానికి దారి తీసిన పరిస్థితులు, మళ్లీ రేసింగ్ మొదలుపెట్టాలని నిర్ణయం తీసుకోవడానికి ముందు చోటు చేసుకునే సంఘటనలు ఈ సినిమాకి కీలకం. లోతైన భావోద్వేగాలకు ఆస్కారం ఉన్న సన్నివేశాలే అవి. కానీ దర్శకుడు రేసింగ్ సన్నివేశాలపై పెట్టినంత శ్రద్ధ వాటిపై పెట్టలేదు. దాంతో సినిమాలో అన్నీ ఉన్నా, ఏదో వెలితి అనే భావన కలుగుతుంది. 2003 నేపథ్యంలో కథ మొదలవుతుంది. హీరో కుటుంబ జీవితం తర్వాత మొదలయ్యే ఫ్లాష్‌బ్యాక్ నుంచే అసలు కథ ట్రాక్ ఎక్కినట్టు అనిపిస్తుంది. సునీల్ నారాయణ్ పాత్ర పరిచయం, నాయకానాయికల ప్రేమ నేపథ్యం, ఇద్దరు ఛాంపియన్ల మధ్య పోటీ, తండ్రీ తనయుల అనుబంధం తదితర సన్నివేశాలతో ప్రథమార్థం సాగుతుంది. ప్రేమ సన్నివేశాల్లో కొత్తదనం ఏమీ లేదు. తొలి భాగంతో పోలిస్తే, ద్వితీయార్థం కథలోనే అసలైన సంఘర్షణ. కథానాయకుడు రేసింగ్‌కు దూరమయ్యేందుకు దారితీసిన పరిణామాలు, మలేషియా రేస్ ట్రాక్‌పైన సాగే డ్రామా ఆకట్టుకుంటుంది. పతాక సన్నివేశాల్లో భాగంగా జర్మనీలో సాగే రేసింగ్ కూడా థ్రిల్లింగ్‌గా అనిపిస్తుంది. ఆ తర్వాత తండ్రీ తనయుల నేపథ్యంలో డ్రామా, భావోద్వేగాలు మెప్పించేలా ఉంటాయి. మొత్తంగా రేసింగ్ నేపథ్యం కారణంగా ఓ కొత్త సినిమాని చూసిన అనుభూతైతే కలుగుతుంది. భావోద్వేగాల మోతాదునూ ఇంకాస్త పెంచి ఉంటే సినిమా మరో స్థాయిలో నిలిచేది.

**--ఎవరెలా చేశారంటే?......** కథానాయకుడు శర్వానంద్ నటనే ఈ సినిమాకి ప్రధానబలం. అచ్చమైన ఓ స్పోర్ట్స్‌మెన్‌లాగే ఆయన తన లుక్‌ని మార్చుకుని తెరపై కనిపించారు. రేసర్‌గా ఆయన ప్రదర్శించిన హావభావాలు, నటన చాలా సహజంగా అనిపిస్తాయి. యాక్షన్‌తోపాటు, భావోద్వేగ సన్నివేశాల్లోనూ ఆయన ప్రభావం చూపించారు. బుల్లెట్ సునీల్ పాత్రలో సీనియర్ హీరో రాజశేఖర్ ఆకట్టుకున్నారు. తండ్రిగా, ఓ కోచ్‌గా ఆయన తన అనుభవాన్నంతా రంగరించి నటించారు. కథానాయిక మాళవిక నాయర్ ప్రాధాన్యమున్న పాత్రలో మెరిసింది. శర్వానంద్‌తో కలిసి మంచి కెమిస్ట్రీని పండించింది. అక్కడక్కడా ఆమె పాత్ర జెర్సీ సినిమాలోని హీరోయిన్‌ని గుర్తు చేస్తుంది. అతుల్ కులకర్ణి, బ్రహ్మాజీ, తులసి తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతికంగా ఈ సినిమా ఉన్నతంగా ఉంది. యువరాజ్ విజువల్స్ కట్టిపడేస్తాయి. గిబ్రాన్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది. పాటలు పర్వాలేదనిపిస్తాయి. దర్శకుడు అభిలాష్ రెడ్డి మోటోక్రాస్ రేస్‌ని అథెంటిక్‌గా తెరపై చూపించిన తీరు మెప్పిస్తుంది. ప్రతి కొడుక్కీ యుద్ధంలో నాన్నే మొదటి సైనికుడు, చీకటి గదిలో ఎవరో రాసిన కథలు చూడటానికి నువ్వు అలవాటు పడిపోతే.. రేపు నీ కథ నువ్వు రాయలేవు`... ఇలా అక్కడక్కడా మాటల్లో మెరుపు కనిపిస్తుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

**--బలాలు....** శర్వానంద్ నటన, రేసింగ్ నేపథ్యం, విజువల్స్

**--బలహీనతలు.....** ఆకట్టుకోని కథ, కథనం, కొరవడిన భావోద్వేగాలు

**-చివరిగా:** బైకర్... రేసులతో థ్రిల్‌ని పంచుతాడు

# వెండితెరపైకి వీరుల పోరాటం

## --బ్రిటిషర్లపై తిరుగుబాటు నేపథ్యంలో సినిమాలు

**స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు పోరాటాలు చేశారు. బ్రిటిషర్లకు ఎదురు నిలిచి అమరులైన వారు ఎందరో ఉన్నారు. ఈ వీరుల పోరాట స్ఫూర్తిని కథలుగా మలిచి, వెండితెరపైకి తెస్తున్నారు కొందరు దర్శకులు. ఆ సినిమాల విశేషాలు తెలుసుకుందాం.**






**--పోరాటానికి కొత్త నిర్వచనం**

"ఆదిపత్యం కోసమే యుద్ధాలు జరుగుతున్న సమయంలో పోరాటానికి ఓ యోధుడు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చాడు. అదేంటి అనేది 'ఫౌజి' సినిమాలో చూడొచ్చు" అని ఈ చిత్రం యూనిట్ చెబుతోంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా ఇది. ఈ సినిమా ప్రధానంగా 1940 నేపథ్యంలో సాగుతుందని తెలిసింది. ఇందులో బ్రిటిష్ సైనికుడి పాత్రలో ప్రభాస్ కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రకథ ప్రధానంగా ప్రేమ, త్యాగం, యుద్ధం వంటి అంశాల మేళవింపుతో ముడి పడి ఉంటుందని తెలిసింది. 'ఫౌజి'లో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గత నెలలో ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొన్నారు ప్రభాస్. అయితే వేసవి కావడంతో ఓ చిన్న బ్రేక్‌లో భాగంగా ప్రభాస్ విదేశాలకు వెళ్లారని, వచ్చే నెలాఖర్లో తిరిగి ఆయన 'ఫౌజి' షూట్‌లో పాల్గొంటారని సమాచారం. హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఈ దసరా సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ఇటీవల ప్రకటించిన సంగతి గుర్తుండే ఉంటుంది.

**--రణబాలి తిరుగుబాటు**

బ్రిటిషర్లకు ఎదురు నిలిచి, తిరుగుబాటు చేసిన ఓ యోధుడి కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'రణబాలి'. రాయలసీమ ప్రాంతంలో 1854-1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా ఇది. ఆ సమయంలో భారతదేశ ప్రజల పట్ల బ్రిటిష్ పాలకులు ఎలాంటి ఆకృత్యాలకు పాల్పడ్డారు? మాతృభూమి కోసం రణబాలి ఎలాంటి పోరాటం చేశాడు? అనే అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథాంశం సాగుతుందని తెలిసింది. 'డియర్ కామ్రేడ్ (2019), ఖుషి (2023)' వంటి చిత్రాల తర్వాత ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా ముచ్చటగా మూడోసారి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. విజయ్ దేవరకొండతో 'టాక్సీవాలా' (2018) వంటి హిట్ ఫిల్మ్ తీసిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో టైటిల్ రోల్‌లో విజయ్ దేవరకొండ నటిస్తుండగా, జయమ్మగా రష్మికా మందన్నా నటిస్తున్నారు. విలన్ సర్ థియోడోర్ హెక్టార్ పాత్రను 'మమ్మీ' సినిమా ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లూ పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ అనంతపురంలో జరుగుతోందని తెలిసింది. విజయ్ దేవరకొండతో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటుండగా, కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. టీ సిరీస్ ఫిలింస్, గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్‌ల సమర్పణలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబరు 11న రిలీజ్ కానుంది.

**--డేవిడ్ రెడ్డి**

'మనల్ని ఇండియన్ డాగ్స్ అనే బ్రిటిషర్లకు అతను వార్ డాగ్ అయ్యాడు..', 'ఏ బ్రిటిష్ ఇండియా నహీ హై, ఏ డేవిడ్ రెడ్డీకా ఇండియా హై'... ఇటీవల విడుదలైన 'స్పీడ్ ఆఫ్ డేవిడ్ రెడ్డి' గ్లింప్స్‌లోని రెండు డైలాగ్స్ ఇవి. మంచు మనోజ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'డేవిడ్ రెడ్డి'. 1897 నుంచి 1920 మధ్య బ్రిటిష్ పాలనా కాలం నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుంది. బ్రిటిష్ క్రూర పాలనకు ఎదురు నిలిచి పోరాడిన యోధుడి పాత్రలో మనోజ్ నటిస్తున్నారు. ఉక్రెయిన్ నటి మరియా ర్యబోషప్క హీరోయిన్‌గా నటిస్తుండగా, ఆర్. పార్తీబన్, కాంచన ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వంలో భరత్ మోటుకూరి, నల్లగంగుల వెంకట్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ఈ ఏడాదే విడుదల కానుందని తెలిసింది.

**--ది ఇండియా హౌస్**

నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'ది ఇండియా హౌస్'. రామ్ వంశీకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వి మెగా పిక్చర్స్ పతాకంపై విక్రమ్ రెడ్డితో కలిసి రామ్ చరణ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అప్పట్లో లండన్‌లో కొందరు భారతీయుల వ్యూహాత్మక కార్యాచరణ, అమలు వంటి అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని తెలిసింది. ప్రధాన సినిమా కథాంశం 1905 నేపథ్యంలో సాగుతుంది. స్వాతంత్ర్య సమర యోధుడు వీర్ సావర్కార్ ప్రస్తావన ఈ సినిమా కథనంలో ఉంటుందని సమాచారం. సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్ కీలక పాత్రపోషిస్తున్నారు.

**--ఒక తిరుగుబాటుదారుని కథ**

'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి హీరోగా అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో ఓ సినిమా రానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మించనున్నారు. 'అన్ని తిరుగుబాటులకు యుద్ధ రంగమే ఆధారం కాదు. కొన్ని విధి చేత ఎంపిక చేయబడతాయి. ఇది ఒక తిరుగుబాటుదారుని కథ' అని ఈ సినిమా కాన్సెప్ట్ గురించి మేకర్స్ తెలిపారు. 18వ శతాబ్దంలో బెంగాల్ ప్రావిన్స్‌లో బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఓ తిరుగుబాటుదారుని నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. తిరుగుబాటుదారునిగా రిషబ్ శెట్టి నటిస్తారు.

# తొలి ఏఐ సినిమా.. ఆసక్తిగా ఫస్ట్ లుక్ పోస్టర్

ఏఐ వచ్చాక అన్ని రంగాల్లో సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నాయి. సినీ ఇండస్ట్రీలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతున్నారు. తాజాగా పూర్తి స్థాయి కృత్రిమ మేధ (ఏఐ)తో రూపొందుతున్న తొలి తెలుగు ఫీచర్ ఫిల్మ్‌గా "అంబ's రివెంజ్" ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు జయవర్ధన్ మాడి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ లలితకళా చిత్రాలు, నక్క తోక ఫిల్మ్స్ బ్యానర్లపై సంయుక్తంగా శ్రీకాంత్ రెడ్డి కుందూరు నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ కథను ఆధారంగా తీసుకుని వినూత్నంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఇవాళ హనుమాన్ జయంతి సందర్భంగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ.. 'తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టాం. "అంబs రివెంజ్" ప్రాజెక్టు కోసం అత్యాధునిక ఏఐ టూల్స్‌ను వినియోగింతాం. విజువల్స్, పాత్రల రూపకల్పన, కథన నిర్మాణం వంటి అంశాలను కొత్త శైలిలో ఆవిష్కరిస్తున్నాం. హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్నాం. ఈ ప్రాజెక్టుకు సంభందించి పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తాం " అని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో ఏఐ ఆధారిత కథాచిత్రాల దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. ఈ పౌరాణిక ప్రయోగాత్మక చిత్రం తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది.



## నందమూరి బాలకృష్ణ మరో కథ సిద్ధమా!



కథానాయకుడు నందమూరి బాలకృష్ణ సినిమాల విషయంలో జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిప్పుడు చిత్రీకరణ దశలోనే ఉంది. దీని తర్వాత దర్శకుడు వివేక్ ఆత్రేయతో ఓ చిత్రం చేయనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడాయనకి మరో యువ దర్శకుడు కథ వినిపించినట్లు తెలుస్తోంది. 'నాంది' చిత్రంతో ప్రేక్షకుల్ని మెప్పించిన విజయ్ కనకమేడల బాలయ్య కోసం ఓ శక్తిమంతమైన పోలీసు కథ సిద్ధం చేసినట్లు సమాచారం. దీన్ని ఇప్పటికే ఆయనకు వినిపించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. పూర్తి స్క్రిప్ట్ విన్నాక దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది.

## భవిష్యత్ ప్రపంచంలో ప్రేమ

ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా... విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. కృతిశెట్టి కథానాయిక. ప్రముఖ కథానాయిక నయనతార నిర్మించారు. ఎస్.జె.సూర్య, యోగిబాబు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 10న శ్రీ పద్మిని సినిమాస్ సంస్థ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ సందర్భంగా ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి టీజర్‌ని విడుదల చేశారు. 'ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది. మనం ఇప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందని అంటున్నాడు...' అంటూ మొదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. భవిష్యత్ ప్రపంచం నేపథ్యంలో సాగే ఓ ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: రవివర్మన్.

## మా ఇంట్లో జరిగిన విశేషం.. నా పూర్వజన్మ సుకృతం: చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి.. ఆంజనేయ స్వామికి పరమభక్తుడు. గురువారం (ఏప్రిల్ 2న) హనుమాన్ జయంతి సందర్భంగా ఓ స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశారు. తన ఇంట్లోని పూజా మందిరంలో సూర్యభగవానుడి కిరణాలు హనుమంతుడి విగ్రహాన్ని తాకాయంటూ సంతోషం వ్యక్తం చేశారు.

**--ప్రతి ఏడాది..**

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజామందిరంలో జరిగిన ఓ విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నాను. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్తవర్ణాలుగా మారి మా పూజామందిరంలో ఉన్న హనుమంతుడిని పై నుంచి కిందివరకు స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ దృశ్యం, ఆ అనుభూతి మాటల్లో చెప్పలేను.

**--పూర్వజన్మ సుకృతం**

ఇటీవల అయోధ్యలో బాలరాముడి నుదుటిపై సూర్యకాంతి ప్రసరించి మెరుస్తున్న అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవెల్లి దేవాలయాల్లో సూర్యకిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే! అలాంటి దైవానుభూతి.. మా ఇంట్లో ఆంజనేయుడిని స్పృశించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

## పంత్, గోయెంకా మధ్య వాడివేడి సంభాషణ!




దిల్లీ క్యాపిటల్స్ చేతిలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పరాజయం అనంతరం మైదానంలో చోటుచేసుకున్న పరిణామాలు చర్చనీయాంశం అవుతున్నాయి. లఖ్‌నవూ ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా, కెప్టెన్ రిషబ్ పంత్ మధ్య వాడివేడి సంభాషణ జరుగుతున్నట్లుగా కనిపిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిశాక గోయెంకా మైదానంలోకి వచ్చి పంత్, ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్‌లతో మాట్లాడుతున్నట్లుగా కనిపించింది.

ఆ సంభాషణలో ఆడియో వినిపించనప్పటికీ.. గోయెంకా ముఖ కవళికలు, పంత్ సమాధానం చెబుతున్న తీరును గమనిస్తే అది తీవ్రతతో కూడిన చర్చేనని స్పష్టమవుతోంది. ఈ దృశ్యాలు నెట్టింట వైరల్ కావడంతో.. 2024 సీజన్‌లో అప్పటి కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో గోయెంకా ప్రవర్తించిన తీరును అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు. అప్పట్లో బహిరంగంగానే కెప్టెన్‌పై అసహనం వ్యక్తంచేసిన గోయెంకా.. ఇప్పుడు పంత్ విషయంలోనూ అలాగే వ్యవహరించాడా అన్న చర్చ మొదలైంది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వస్తుండటంతో 'ఎక్స్' వేదికగా గోయెంకా స్పందించాడు. ''ఇది సుదీర్ఘమైన సీజన్. ఏదైనా అర్థవంతమైన దానిని నిర్మించే క్రమంలో ఇలాంటి సందర్భాలు ఒక భాగం మాత్రమే. మా కెప్టెన్, జట్టు బలంగా పుంజుకుంటారన్న నమ్మకం ఉంది. మాకు మద్దతు తెలిపిన అభిమానులందరికీ ధన్యవాదాలు. ఈ సీజన్‌లో లఖ్‌నవూ జట్టు ప్రస్థానం ఇప్పుడే మొదలైంది'' అని గోయెంకా పేర్కొన్నాడు.

## టైటిల్ పోరులో శీతల్, పాయల్




ప్రపంచ పారా ఆర్చరీ ర్యాంకింగ్ సిరీస్‌లో భారత ఆర్చర్ల ఆధిపత్యం కొనసాగుతోంది. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్ శీతల్ దేవి, పాయల్ నాగ్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. శనివారం వీరిద్దరూ స్వర్ణం కోసం తలపడనున్నారు. సెమీఫైనల్లో టాప్ సీడ్ శీతల్ 144142తో షాహిదా అలిమ్ (సింగపూర్)పై విజయం సాధించింది. పాయల్ 144142తో రెండో సీడ్ జనత్ అతిమోవా (కజకిస్థాన్)పై నెగ్గింది. మహిళల డబుల్స్‌లోనూ శీతల్, పాయల్ ద్వయం సత్తాచాటింది. 155 146తో థాయ్‌లాండ్ జంటపై గెలిచి తుదిపోరుకు అర్హత సాధించింది. మిక్స్‌డ్ విభాగంలో శీతల్, తోమన్ కుమార్ జోడీ 152143తో జపాన్ జంటపై విజయం నమోదు చేసింది. పురుషుల రికర్వ్ పోటీల్లో పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ 60తో గెన్వీ వాక్ (దక్షిణ కొరియా)పై గెలిచాడు. మహిళల రికర్వ్ విభాగంలో భావన 64తో జీవా లావ్రిక్ (స్లోవేనియా)ను ఓడించింది.

# సన్‌రైజర్స్ మొదలెట్టారు

- –హైదరాబాద్‌కు తొలి విజయం
- –నితీశ్ మెరుపులు
- –చెలరేగిన అభిషేక్, హెడ్
- –కోల్‌కతా ఓటమి

కోల్‌కతాలో సన్‌రైజర్స్ సత్తా చాటింది. ఐపీఎల్ 19లో బోణీ కొట్టింది. పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ.. నైట్‌రైడర్స్‌ను చిత్తుగా ఓడించింది. ఇటు బ్యాటుతోనూ, అటు బంతితోనూ మెరిసిన నితీశ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్ హీరో. హెడ్, అభిషేక్, క్లాసెన్ కూడా దంచేశారు. సన్‌రైజర్స్ విజయంలో పేసర్లు ఉనద్కత్, ఇషాన్ మలింగలదీ కీలక పాత్రే. కోల్‌కతాకు ఇది వరుసగా రెండో ఓటమి. ఈ సీజన్‌లో ఛేదనలో ఓడిపోయిన తొలి జట్టు నైట్‌రైడర్సే కావడం విశేషం. ఈడెన్ గార్డెన్స్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. గురువారం 65 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై విజయం సాధించింది. క్లాసెన్ (52; 35 బంతుల్లో 4×4, 1×6), అభిషేక్ శర్మ (48; 21 బంతుల్లో 4×4, 4×6), హెడ్ (46; 21 బంతుల్లో 6×4, 3×6) మెరవడంతో మొదట సన్‌రైజర్స్ 8 వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' నితీశ్‌కుమార్ రెడ్డి (39; 24 బంతుల్లో 4×4, 1×6) కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఛేదనలో కోల్‌కతా 16 ఓవర్లలో 161 పరుగులకే ఆలౌటైంది. రఘువంశీ (52; 29 బంతుల్లో 6×4, 2×6) టాప్ స్కోరర్. ఉనద్కత్ (3/21), ఇషాన్ మలింగ (2/14), నితీశ్ (2/17) కేకేఆర్‌ను దెబ్బతీశారు.

**తడబడిన కోల్‌కతా:** కోల్‌కతా ఛేదన మెరుపులతో ఆరంభమైంది. ఓపెనర్ ఫిన్ అలెన్ (28) వరుసగా 4, 4, 6, 6, 4 బాదేయడంతో ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే పైన్ 25 పరుగులు ఇచ్చుకున్నాడు. రెండో ఓవర్లో అలెన్‌ను హర్ష్ దూబె ఔట్ చేసినా.. రఘువంశీ చకచకా సిక్స్‌లు, ఫోర్లు బాదడంతో అయిదో ఓవర్లో 67/1తో నిలిచింది కోల్‌కతా. కానీ రహానె (8)ను ఉనద్కత్ ఔట్ చేయడం, గ్రీన్ (2) రనౌట్ కావడంతో 74/3కు చేరుకుంది. ఆ స్థితిలో చక్కని బ్యాటింగ్‌ను కొనసాగించిన రఘువంశీ.. రింకు సింగ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. 10 ఓవర్లలో 110/3తో లక్ష్యం దిశగానే సాగింది కేకేఆర్. అయితే శివాంగ్ ఓవర్లో (11వ) రింకు రెండు ఫోర్లతో ఊపందుకున్న దశలో సమన్వయలోపం కారణంగా రఘువంశీ రనౌట్ కావడం ఆ జట్టుకు పెద్ద దెబ్బ. కుదురుకున్న భాగస్వామ్యం విడిపోవడంతో కోల్‌కతా ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. నితీశ్ వరుస ఓవర్లలో అనుకుల్ (0), రింకు (35)లను ఔట్ చేసి ఆ జట్టును చిక్కుల్లోకి నెట్టాడు. సాధించాల్సిన రన్‌రేట్ 13కు చేరుకుంది. నరైన్ (12) రెండు సిక్స్‌లు బాదినా ఎక్కువ సేపు నిలవలేకపోయాడు. 15వ ఓవర్లో అతడు ఇషాన్ మలింగ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అదే ఓవర్లో రమణ్‌దీప్ (10) కూడా వెనుదిరగడంతో 154/7తో కేకేఆర్ అవకాశాలకు తెరపడ్డట్లయింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ ఎంతోసేపు నిలవలేదు.

**ధనాధన్ బాదేసి..:** 226/8. ఇది పెద్ద స్కోరే. కానీ సన్‌రైజర్స్ ఆరంభం ప్రకారం చూస్తే తక్కువే. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు హెడ్, అభిషేక్ జంట కళ్లు చెదిరే ఆరంభాన్నిచ్చింది. 5 ఓవర్లకే స్కోరును 70 దాటించింది. మొదట విరుచుకుపడింది హెడ్. ముజరబాని ఓవర్లో రెండు ఫోర్లు బాదిన అతడు.. వైభవ్ అరోరా బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు కొట్టాడు. జాగ్రత్తగా ఆరంభించిన అభిషేక్.. అయిదో ఓవర్లో జోరందుకున్నాడు. అతడు రెండు సిక్స్‌లు, మూడు ఫోర్లు బాదడంతో ఆ ఓవర్లో వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 పరుగులు సమర్పించుకున్నాడు. ఓపెనర్ల జోరు చూస్తుంటే అభిమానుల ఆలోచన 300 వైపు కూడా మళ్లింది. కానీ సన్‌రైజర్స్‌కు షాక్. ఒక్కసారిగా ఆ జట్టు ఊపు కోల్పోయింది. బంతితో పుంజుకున్న కోల్‌కతా.. చకచకా వికెట్లు పడగొట్టి పోటీలోకి వచ్చింది. హెడ్‌ను ఔట్ చేయడం ద్వారా 82 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యాన్ని కార్తీక్ త్యాగి విడదీశాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి అభిషేక్ స్కోరు 100 దాటించాడు. కానీ సన్‌రైజర్స్ 7 పరుగుల వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయి 118/4తో నిలిచింది. ముజరబాని ఒకే ఓవర్లో ఇషాన్ కిషన్ (14), అభిషేక్‌లను వెనక్కి పంపగా.. అనికేత్ వర్మ (1)ను అనుకుల్ రాయ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత స్కోరు వేగం తగ్గిపోయింది. ఇన్నింగ్స్‌ను తిరిగి నిర్మించే పనిలో పడ్డ క్లాసెన్, నితీశ్‌కుమార్ రెడ్డిలు జాగ్రత్తగా ఆడారు. 16 ఓవర్లకు స్కోరు 175/4. ఆ తర్వాత నితీశ్, క్లాసెన్ బ్యాట్ ఝుళిపించారు. సన్‌రైజర్స్ ఆఖరి నాలుగు ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 51 పరుగులు రాబట్టింది.

**--రఘువంశీ రనౌటై.. నాటౌటై**

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో కోల్‌కతా బ్యాటర్ కామెరూన్ గ్రీన్ అనూహ్యంగా రనౌటయ్యాడు. ఇషాన్ మలింగ వేసిన ఆరో ఓవర్ చివరి బంతికి బ్యాటర్ రఘువంశీ స్ట్రెట్ డ్రైవ్ ఆడాడు. కానీ ఇషాన్ బూట్‌కు తగిలిన బంతి అక్కడే ఆగిపోయింది. కానీ ఇది గమనించని నాన్‌స్ట్రైకర్ కామెరూన్ గ్రీన్ పరుగు మొదలుపెట్టాడు. రఘువంశీ కాస్త ఆలస్యంగా స్పందించాడు. అతడు వచ్చేలోగా బౌలర్ ఇషాన్ బంతిని అందుకుని రనౌట్ చేశాడు. అప్పటికి 31 పరుగులు చేసిన రఘువంశీ నిరాశతో పెవిలియన్ బాట పట్టాడు. అయితే రిప్లే చూసిన థర్డ్ అంపైర్.. గ్రీన్‌ను ఔట్‌గా ప్రకటించాడు. ఇషాన్ బంతిని అందుకుని వికెట్లను గిరాటేసే సమయానికి రఘువంశీని గ్రీన్ దాటలేదు. పైగా బౌలర్ ఎండ్‌కు సమీపంలోనే ఉండడంతో అంపైర్... గ్రీన్‌ను ఔట్‌గా ప్రకటించాడు. జీవనదానం దక్కడంతో తిరిగొచ్చిన రఘువంశీ అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత అతడు రనౌట్‌గానే పెవిలియన్ చేరడం కొసమెరుపు.

**---ఆ క్యాచ్‌పై దుమారం**





మంచి ఊపు మీదున్న దశలో అభిషేక్ శర్మ ఔట్ కావడం సన్‌రైజర్స్‌ను దెబ్బతీసింది. అయితే అతడు ఔటైన తీరు వివాదాస్పదమైంది. ముజరబాని స్లో షార్ట్ బంతిని అతడు షాట్ ఆడగా.. డీప్ స్క్వేర్ లెగ్‌లో వరుణ్ చక్రవర్తి కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. నేలకు కొన్ని సెంటీమీటర్ల ఎత్తులో అతడు బంతిని ఒడిసిపట్టాడు. అయితే వరుణ్ క్యాచ్ స్పష్టంగా పట్టాడో లేదో తెలుసుకోవడం కోసం అనేక కోణాల్లో రీప్లేలు చూసిన మేనన్.. అభిషేక్ ఔటైనట్లు ప్రకటించాడు. ఈడెన్ గార్డెన్స్ దద్దరిల్లిపోయింది. అభిషేక్ అసంతృప్తితో మైదానాన్ని వీడాడు. ఈ ఔట్‌పై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అభిషేక్ ఔటని కొందరు.. కాదని కొందరు వ్యాఖ్యానించారు. అంపైర్ మేనన్ నిర్ణయం సరైందేనని మాజీ ఆటగాడు అశ్విన్ అన్నాడు.



**సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్:** హెడ్ (సి) గ్రీన్ (బి) త్యాగి 46; అభిషేక్ (సి) వరుణ్ (బి) ముజరబాని 48; ఇషాన్ (సి) రింకు (బి) ముజరబాని 14; క్లాసెన్ (సి) రమణ్‌దీప్ (బి) ముజరబాని 52; అనికేత్ (సి) రింకు (బి) అనుకుల్ 1; నితీశ్ (సి) వరుణ్ (బి) అరోరా 39; సలీల్ (బి) అరోరా 0; హర్ష్ నాటౌట్ 9; శివాంగ్ కుమార్ (సి) రహానె (బి) ముజరబాని 4; ఎక్స్‌ట్రాలు 13;
**మొత్తం:** (20 ఓవర్లలో 8 వికెట్లకు) 226;
**వికెట్ల పతనం:** 182, 2111, 3112, 4118, 5200, 6200, 7222, 8226;
**బౌలింగ్:** అరోరా 40472, ముజరబాని 40414; నరైన్ 40390; వరుణ్ 20310; త్యాగి 40481; అనుకుల్ 20161

**కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్:** అలెన్ (సి) అండ్ (బి) హర్ష్ 28; రహానె (సి) మలింగ (బి) ఉనద్కత్ 8; రఘువంశీ రనౌట్ (శివాంగ్) 52; గ్రీన్ రనౌట్ (మలింగ) 2; రింకు (సి) ఉనద్కత్ (బి) నితీశ్ 35; అనుకుల్ (సి) ఇషాన్ (బి) నితీశ్ 0; రమణ్‌దీప్ (సి) ఉనద్కత్ (బి) మలింగ 10; నరైన్ (సి) అనికేత్ (బి) మలింగ 12; త్యాగి (సి) ఇషాన్ (బి) ఉనద్కత్ 5; అరోరా నాటౌట్ 1; వరుణ్ (బి) ఉనద్కత్ 0; ఎక్స్‌ట్రాలు 8;
**మొత్తం:** (16 ఓవర్లలో ఆలౌట్) 161;
**వికెట్ల పతనం:** 130, 267, 374, 4120, 5120, 6139, 7154, 8159, 9161;
**బౌలింగ్:** పైన్ 20350; హర్ష్ 20171; అభిషేక్ 10150; ఉనద్కత్ 30213; ఇషాన్ మలింగ 20 142; శివాంగ్ 40410; నితీశ్ 20172

## మెరుపల్లే వచ్చాడు.. దిల్లీని గెలిపించాడు



ఐపీఎల్ 19లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌దిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్! ఛేదించాల్సిన లక్ష్యం 142 పరుగులే.. కానీ దిల్లీ కేఎల్ రాహుల్‌తో సహా నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లఖ్‌నవూ బౌలర్ల ఊపు చూస్తే దిల్లీకి కష్టమే అనిపించింది. అంత ఒత్తిడిలోనూ ఒకడు నిలిచాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ (47 బంతుల్లో 70 నాటౌట్)తో దిల్లీని గెలిపించిన ఆ కుర్రాడే సమీర్ రిజ్వీ. నిరుడు దిల్లీ తరఫున ఒకే ఇన్నింగ్స్ ఆడే అవకాశం లభించింది. ఈసారి ఆడిన తొలి ఇన్నింగ్సే అతడిని ఎంతో ప్రత్యేకంగా నిలబెట్టింది. ఆధారపడదగ్గ ఆటగాడిగా తనను తాను నిరూపించుకున్న ఇన్నింగ్స్ అది.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన 22 ఏళ్ల సమీర్ రిజ్వీ క్రికెటర్‌గా మారడమే ఓ చిత్రం. ఎందుకంటే అతడికి నాన్న హసీన్ మద్దతు లేదు. కానీ మామయ్య తంకీబ్ అక్తర్ ప్రోత్సాహంతో క్రికెట్లో ఎదిగాడు. తాను వద్దని చెబుతున్నా రిజ్వీని ప్రోత్సహించడంతో తంకీబ్‌ను రిజ్వీ కుటుంబం చాలా ఏళ్లు తమ గడప కూడా తొక్కనీయలేదు. ఇంతటి ఒత్తిడి ఉన్నా క్రికెట్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలన్న పెద్ద కలతో రిజ్వీ ముందుకెళ్లాడు. మేరఠ్‌లోని గాంధీబాగ్ అకాడమీలో క్రికెట్లో ఓనమాలు నేర్చుకున్నాడు. మామయ్య తంకీబే అతడికి కోచ్. హార్డ్ హిట్టర్‌గా ఎదిగిన అతడు.. ఉత్తర్‌ప్రదేశ్ క్రికెట్ లీగ్‌లో సత్తా చాటాడు. లీగ్‌లో స్థిరంగా రాణించి కుడి చేతి వాటం రైనా అనే పేరు సంపాదించాడు. అతడి ప్రతిభను గుర్తించిన చెన్నై సూపర్ కింగ్స్ 2024 వేలంలో ఏకంగా రూ.8.40 కోట్లు వెచ్చించి ఈ కుర్రాడిని సొంతం చేసుకుంది. రిజ్వీ అంతటి డబ్బును అతడు ఊహించనేలేదు. అంచనాల ఒత్తిడి కారణమేమో గానీ వేలంలో పలికిన ధరకు అతడు న్యాయం చేయడంలో విఫలమయ్యాడు. తొలి సీజన్లో 5 మ్యాచ్‌ల్లో 51 పరుగులే చేయగలిగాడు. 'ఆట గురించి మాత్రమే ఆలోచించు.. నిన్ను ఎంత విలువ పెట్టి కొన్నారో ఆలోచించొద్దు' అని అప్పటి కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని సలహా రిజ్వీలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. కానీ మరో సీజన్‌లో ఆ జట్టు తరఫున ఆడే అవకాశం మాత్రం దక్కలేదు.

2024 సీజన్ తర్వాత రిజ్వీని సీఎస్కే వదిలేయడంతో వేలంలో దిల్లీ క్యాపిటల్స్ రూ.95 లక్షలకే అతడిని దక్కించుకుంది. 'హార్డ్ హిట్టింగ్ మాత్రమే కాదు..భిన్నమైన షాట్లు ప్రయత్నించు, మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లపై ఆధిపత్యం ప్రదర్శించు' అని కేఎల్ రాహుల్ ఇచ్చిన సలహాను రిజ్వీ పాటించాడు. స్వీప్, ర్యాంప్, స్విచ్ షాట్లు సాధన చేశాడు. 2025 సీజన్లో అవకాశం దక్కిన ఏకైక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై 25 బంతుల్లో అజేయంగా 58 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఈ ఏడాది తొలి మ్యాచ్‌లోనే మ్యాచ్‌ను గెలిపించే ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో 14 మ్యాచ్‌ల్లో 2 అర్ధసెంచరీలతో 242 పరుగులు చేసిన రిజ్వీ.. తాజా ఇన్నింగ్స్ (లఖ్‌నవూపై) ఇచ్చిన ఉత్సాహంతో రాబోయే మ్యాచ్‌ల్లో ఎలా చెలరేగుతాడో చూడాలి. ''యూపీ టీ20 లీగ్‌లో నేను నాలుగో స్థానంలోనే ఆడేవాడిని. ఐపీఎల్‌నూ ఇదే స్థానంలో బ్యాటింగ్ ఆడే అవకాశం దక్కడంతో ఆత్మవిశ్వాసం వచ్చింది. స్వేచ్ఛగా నా ఆట ఆడమని కోచ్‌లు ప్రోత్సహించారు. ఐపీఎల్‌లో ఆడిన కొన్ని ఇన్నింగ్స్‌ల్లో స్థిరంగా రాణించేందుకు ప్రయత్నించా. భారత్ జెర్సీ ధరించాలన్నది నా కల. ఏదో ఒకటి రెండు మ్యాచ్‌లు కాదు. సీనియర్ జట్టుకు ఎక్కువ కాలం ప్రాతినిధ్యం వహించాలనే ఆశ ఉంది'' అని రిజ్వీ తెలిపాడు.

## పంజాబ్‌తో మ్యాచ్.. చెన్నై పుంజుకునేనా?




తొలి మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైన చెన్నై సూపర్‌కింగ్స్.. 2026 ఐపీఎల్‌లో మరో పరీక్షకు సిద్ధమైంది. శుక్రవారం జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఢీకొంటుంది. కుర్రాళ్లతో నిండిన చెన్నై.. రాజస్థాన్‌తో పోరులో అన్ని విభాగాల్లోనూ తేలిపోయింది. మొదట సీఎస్కే అతికష్టంగా 127 పరుగులు చేయగా.. రాజస్థాన్ 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. పంజాబ్‌పై పైచేయి సాధించాలంటే చెన్నై బలంగా పుంజుకోవాలి. ఈ సీజన్‌లో సొంతగడ్డపై ఆ జట్టు ఆడుతున్న తొలి మ్యాచ్ ఇది. చెన్నై తరఫున అరంగేట్రంలో ప్రభావం చూపలేకపోయిన సంజు శాంసన్.. ఈసారి చెలరేగుతాడని ఆ జట్టు ఆశిస్తోంది. కార్తీక్ శర్మలాంటి యువ బ్యాటర్ టోర్నీ సాగుతున్నకొద్దీ మెరుగుపడతారని భావిస్తున్నారు. గాయం కారణంగా తొలి మ్యాచ్‌లో ఆడలేకపోయిన బ్రెవిస్.. ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్న విషయంలో స్పష్టత లేదు. వైభవ్ సూర్యవంశీ ధాటికి తేలిపోయిన బౌలర్లు మ్యాట్ హెన్రీ, నూర్ అహ్మద్ ఈ మ్యాచ్‌లో ఎలా ఆడతారో చూడాలి. మరోవైపు గుజరాత్‌పై గెలిచిన పంజాబ్.. ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది.

## క్రికెట్‌కు డసెన్ గుడ్‌బై



దక్షిణాఫ్రికా ఆటగాడు రసీ వాండర్ డసెన్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ''దక్షిణాఫ్రికా తరఫున బరిలో దిగడం గొప్ప గౌరవంగా భావిస్తా. సఫారీ జట్టు జెర్సీలో మాత్రమే నా ప్రయాణం ముగిసింది.. దేశవాళీ క్రికెట్లో కొనసాగుతా. తర్వాతి తరం ఆటగాళ్లను తయారు చేయడంలోనూ నా వంతు కృషి చేస్తా. నా కెరీర్‌లో మద్దతుగా నిలిచిన కోచ్‌లకు, ఆటగాళ్లకు.. అలాగే నా భార్యకు కృతజ్ఞతలు'' అని 37 ఏళ్ల డసెన్ చెప్పాడు. 2018లో దక్షిణాఫ్రికా తరఫున అరంగేట్రం చేసిన అతడు.. గత ఏడాది మార్చి నుంచి జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. డసెన్ మొత్తం 18 టెస్టులు (905 పరుగులు), 71 వన్డేలు (2657), 57 టీ20 (1406)ల్లో సఫారీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2022లో ఐపీఎల్‌లో రాజస్థాన్ తరఫున 3 మ్యాచ్‌లు ఆడాడు.

## క్రికెటర్లు చిన్నప్పట్నుంచే గోల్ఫ్ ఆడాలి




వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించడానికి క్రికెటర్లు చిన్న వయసు నుంచే గోల్ఫ్ ఆడటం అలవాటు చేసుకోవాలని భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్‌సింగ్ సూచించాడు. క్రికెట్‌కు రిటైర్మెంట్ తర్వాత గోల్ఫ్‌లో చురుగ్గా పాల్గొంటున్న యువీ.. ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (ఐజీపీఎల్)కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడయ్యాడు. ''క్రికెటర్లు గోల్ఫ్ కూడా ఆడాలి. నేను కాస్త ముందుగానే గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టి ఉండాల్సింది.

నా క్రికెట్ కెరీర్‌కు ఎంతగానో ఉపయోగపడేది. గోల్ఫ్ మనసును తేలికపరుస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా వంటి దేశాల క్రికెటర్లంతా చిన్నప్పట్నుంచే గోల్ఫ్ ఆడుతున్నారు'' అని యువీ తెలిపాడు.

## ఐపీఎల్‌కు అనుమతించాలని కోర్టుకు తుషార




ఐపీఎల్‌లో ఆడేందుకు తనకు శ్రీలంక క్రికెట్ బోర్డు నిరభ్యంతర పత్రం ఇవ్వకపోవడంపై ఆ దేశ ఫాస్ట్‌బౌలర్ నువాన్ తుషార కొలంబో జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ఎన్‌ఓసీ ఇచ్చేలా లంక బోర్డును ఆదేశించాలని అతడు కోరాడు. 31 ఏళ్ల తుషార ఆర్సీబీకి ఆడాల్సింది. కానీ ఫిట్‌నెస్ పరీక్షల్లో విఫలమయ్యాడన్న కారణంతో లంక బోర్డు అతడికి ఎన్‌ఓసీ ఇవ్వలేదు. శ్రీలంక క్రికెట్ (ఎస్‌ఎల్‌సీ)తో తుషార కాంట్రాక్ట్ మార్చి 31న ముగిసిందని, ఒప్పందాన్ని కొనసాగించాలనే ఉద్దేశం అతడికి లేదని స్థానిక మీడియా పేర్కొంది. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరవ్వాలని భావిస్తున్నట్లు అతడు.. ఎస్‌ఎల్‌సీకి చెప్పినట్లు తెలిపింది. ఆటకు వీడ్కోలు చెప్పాలనుకుంటున్న తనకు ఫిట్‌నెస్ లేదన్న కారణంతో ఎన్‌ఓసీ తిరస్కరించడం సరికాదన్నది తుషార వాదన. ఎస్‌ఎల్‌సీ నిర్ణయాన్ని పక్కన పెట్టాలని అతడు న్యాయస్థానాన్ని కోరాడు. 2025లో తుషారను ఆర్సీబీ రూ.1.6 కోట్లకు కొనుక్కుంది.